RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

## వైభవంగా దుర్గాభవాని ఆలయంలో లక్ష దీపోత్సవం

కరీంనగర్, నవంబర్ 25(ఎ.ఎం.ఎస్): కార్తీక మాసంలో భాగంగా కరీంనగర్ మండలం నగునూర్ లోని శ్రీదుర్గాభవాని దేవాలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో కార్తీక మాస లక్ష దీపకాంతుల మహోత్సవం వైభవంగా జరిగింది. దీపసంకల్పన అనంతరం ఏకకాలంలో దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు దీపాలు వెలిగించారు. భక్తులతో దుర్గాభవాని ఆలయం కిటకిటలాడింది.

# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

## దళితుల అభ్యున్నతి కోసం పోరాటం చేయాలి

సత్తుపల్లి, నవంబర్ 25(ఎ.ఎం.ఎస్): దళితుల అభ్యున్నతి కోసం అందరు కలిసికట్టుగా పోరాటం చేయాలని దళిత సమైఖ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. సత్తుపల్లి కళాభారతి ఆడిటోరియంలో దళిత సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ఆయన మాట్లాడారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాంబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి చిన్ని, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మరాజు, నాయకుడు బోస్, పాల్గొన్నారు.

సంపుటి : 12 ‖ సంచిక : 170 ‖ ఆదిలాబాద్ ‖ మంగళవారం,నవంబర్ 26, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

# అదానీ నుంచి వంద కోట్ల విరాళాన్ని స్వీకరించబోం

- ఇదే విషయాన్ని ఆ కంపెనీకి రాసిన లేఖలో పేర్కొన్నాం
- ఈ వ్యవహారంలో నాపైనా, మంత్రులపైనా దుష్ప్రచారం
- విలేకర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- జైలుకెళితే సీఎం అవుతాననే భావనలో కేటీఆర్
- అదే నిజమైతే ముందుగా కవితే సీఎం అవుతారంటూ ఎద్దేవా
- అదానీ కంపెనీతో గతంలో బీఆర్ ఎస్ అంటకాగిందంటూ ఆగ్రహం



హైదరాబాద్ : రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం అదానీ గ్రూప్ నుంచి రూ.వంద కోట్ల విరాళాన్నిస్వీకరించబోవటం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ గ్రూప్‌నకు లేఖ రాసినట్టు ఆయన వెల్లడించారు. స్కిల్ వర్సిటీ కోసం అదానీ గ్రూప్ ఇచ్చిన విరళాన్ని, తనకు, మంత్రులకు ఇచ్చినట్టు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచి డబ్బులు రాలేదంటూ స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తదితరులతో కలిసి రేవంత్ మాట్లాడారు. అదానీ నుంచి నిధులు స్వీకరించారని రాష్ట్ర ప్రభుత్వంపై కొందరు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా ఏదైనా అంశంలో పెట్టుబడులు పెట్టేందుకు అందరికీ అవకాశాలు ఇవ్వాలనే నిబంధన ఉందని తెలిపారు. నిబంధనల మేరకు టెండర్లను దక్కించుకున్న ఏ సంస్థలకైనా పెట్టుబడులకు అవకాశం ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టంగా వివరించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి ఏర్పాటు చేసిన స్కిల్స్ యూనివర్సిటీ కోసం కార్పస్ ఫండ్ కింద పలు కంపెనీలు నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి.అందులో భాగంగా అదానీ కూడా రూ.100 కోట్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు.ఇప్పటి వరకు ఆదానీతో సహా ఏ సంస్థ నుంచి తెలంగాణ ప్రభుత్వం ఫండ్ తీసుకోలేదు.జరుగుతున్న వివాదాల నేపథ్యంలో అదానీ ఇస్తామన్న రూ.100 కోట్లు స్వీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని లేఖ రాశాము.రూ.100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయొద్దని లేఖలో పేర్కొన్నాం. పక్క రాష్ట్రాల్లో, పక్క దేశాల్లో అదానీ విషయంలో జరుగుతున్న వివాదానికి తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదు.ఒక సదుద్దేశంతో ప్రారంభించిన స్కిల్స్ యూనివర్సిటీ వివాదాస్పదం కావడం మాకు ఇష్టం లేదు.అందుకే అదానీ నుంచి రూ.100 కోట్లు తీసుకోకూడదు అని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ అంశాన్ని రాజకీయ కోణంలో చూసి వివాదాస్పదం చేయవద్దని కోరుతున్నా.నేను ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి మీడియా మంత్రివర్గ విస్తరణ అంశాన్ని తెరపైకి తెస్తోంది.ఇవాళ్టి నా ఢిల్లీ పర్యటన ఓం బిర్లా కూతురు వివాహానికి హాజరు కావడానికిఈ పర్యటనకు రాజకీయ ప్రాధాన్యత లేదు.రేపు తెలంగాణ లోక్ సభ సభ్యులకు, రాజ్యసభ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సభలో లేవనెత్తాల్సిన అంశాలపై వారితో చర్చిస్తాం.రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతులను తీసుకొచ్చేందుకు కావాల్సిన కార్యాచరణ రూపొందిస్తాం.రాష్ట్రానికి రావాల్సిన నిధులను, అనుమతుల కోసం రేపు అందుబాటులో ఉన్న కేంద్ర మంత్రులను కలుస్తాం.కొంతమంది అగ్రాన్ పాటలా నా పర్యటనకు లెక్కలేస్తున్నారు..నేనేమీ మీలా మోదీ ముందు మోకరిల్లాడానికి ఢిల్లీవెళ్లడం లేదు.ఎవరి కాళ్ళో పట్టుకోవడానికో, కేసుల నుంచి తప్పించుకోవడానికో, గవర్నర్ అనుమతి ఇవ్వొద్దని కోరేందుకో నేను ఢిల్లీ వెళ్లడం లేదు.గత పదేళ్లుగా తెలంగాణకు తీవ్ర నష్టం జరిగింది.కేంద్రం నుచి నిధులు తెచ్చుకోవడం మన హక్కు.రాష్ట్రానికి రావాల్సిన నిధులు బీజేపీతన ట్రెజరీ నుంచి ఏం ఇవ్వడం లేదు... కేంద్ర ప్రభుత్వ ట్రెజరీ నుంచే ఇస్తుంది.రాజకీయ పక్షపాతం చూపకుండా వారిని వెళ్లి కలిసినపుడే నిధులు రాబట్టుకోవాలి. ఇందుకోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం. మీ కడుపు మంట, దుఃఖం మాకు తెలుసు.. మీ కాకి గోలను మేం పట్టించుకోము.ఇది ఒకరిపై కోపం, పగ చూపాల్సిన సమయం కాదు.కార్యదీక్షతో తెలంగాణ అభివృద్ధి కోసం మేం ముందుకు వెళతాం.అదానీ ఫ్లైట్ లో ఆడంబరంగా తిరిగింది వాళ్లు. పెట్టుబడుల విషయంలో ఎవరికీ ఆయాచిత లబ్ది చేకూర్చబోం. కేసీఆర్ లా మేం అదానీ నుంచి అప్పనంగా తీసుకోలేదు. ఆదానితో ఇన్ని ఒప్పందాలు చేసుకున్నవారా మాపై ఆరోపణలు చేస్తున్నారు.మహారాష్ట్ర నాందేడ్ లోక్ సభ ఎన్నికలో కాంగ్రెస్ గెలిచింది..వయనాడ్ లో ప్రియాంక గాంధీకి రాహుల్ గాంధీ కంటే ఎక్కువ మెజారిటీ వచ్చింది. రాష్ట్రానికి ఒకరకంగా కేంద్రానికి ఒకరకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. దేశంలో ఎక్కడ చూసినా బీజేపీని తిరస్కరించారు.బీజేపీ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారురో అర్థం కావడంలేదు. కేటీఆర్ ఒక సైకో రామ్.. సైకో రామ్ గురించి ఎక్కువ మాట్లాడదలచుకోలేదు...అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.



న్యూఢిల్లీ : తెలంగాణ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా గారి కూతురు వివాహానికి హాజరుకావడానికి ఢిల్లీ వెళ్ళిన స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు తెలంగాణ భవన్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారిని కలిసి శాలువాతో కప్పి పుష్ప గుచ్ఛం అందించారు. ఈసందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ విశేషాలను గవర్నర్ కి వివరించిన స్పీకర్ ప్రసాద్ గారు తెలంగాణ కాశ్మీర్ అనంతగిరి, మూసీ నది జన్మస్థానం, అనంత పద్మనాభ స్వామి దేవాలయం తమ నియోజకవర్గంలో ఉన్నాయని, సందర్శనకు రావాలని గవర్నర్ ని ఆహ్వానించారు. సభాపతి ప్రసాద్ కుమార్ గారి ఆహ్వానానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సానుకూలంగా స్పందించారు.

# సర్కార్ నిర్లక్ష్యంతోనే విద్యార్థిని బలి

- కలుషిత ఆహారంతో రోజుకో చోట ఆస్పత్రి పాలవుతున్న విద్యార్థులు
- 11 నెలల్లో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కొల్పోయారు
- విద్యార్థిని శైలజ మృతికి బాధ్యత వహిస్తూ సర్కార్ వారి కుటుంబానికి అండగా నిలువాలి
- తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్

హైదరాబాద్ : ఎంతో భవిష్యత్ ఉన్న వాంకిడి గిరిజన గురకుల విద్యార్థిని శైలజ కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యానికి బలైందని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ మండిపడ్డారు. ఉన్నత చదువులు చదివి వారి కుటుంబానికి అండగా నిలవాల్సిన విద్యార్థిని ఈ విదంగా విగతజీవి మారడం దురదృష్టమన్నారు. కావాలనే రేవంత్ రెడ్డి సర్కార్ కొన్ని కార్పోరేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాసేందుకు కేసీఆర్ స్థాపించిన



గురుకులాలను నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. 25 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్ మీద విద్యార్థిని అనుభవించిన నరకానికి ప్రభుత్వమే జవాబు చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన 11 నెలల్లోనే 42 మంది విద్యార్థులు ప్రాణాలు కొల్పోయారని మండిపడ్డారు. నిత్యం రాష్ట్రంలో ఏదో ఒక మూల కలుషిత ఆహారంతో విద్యార్థులు ఆస్పత్రుల పాలు అవుతున్న ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు.

వాంకిడి గురుకులంలో నాణ్యత లేని భోజనం పెట్టకుండా అస్వస్థతకు గురైన విద్యార్థులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడం వల్లే ఈఘోరం జరిగిందన్నారు. గిరిజన విద్యార్థినీ మరణానికి బాధ్యత వహిస్తూ వారి కుటుంబానికి అండగా నిలువాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## 28న హేమంత్ సొరేన్ ప్రమాణస్వీకారం

రాంచీ: జార?ండ్ నవంబర్ 28న ముఖ్యమంత్రిగా హేమంత్ సొరేన్ ప్రమాణస్వీకారోత్సవానికి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీ, ఆర్ జెడి తేజస్వి యాదవ్ సహా ఇండియా బ్లాక్ కు చెందిన ప్రముఖ నాయకులందరూ హాజరు కానున్నారు. జార?ండ్ లో 81 అసెంబ్లీ సీట్లలో జెఎంఎం సంకీర్ణం 56 సీట్లను గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోతున్నది.బిజెపికి చెందిన గంలియేల్ హెంబ్రోం ను 39791 ఓట్లతో సొరేన్ ఓడించి తన బర్హాయిత్ సీటును దక్కించుకున్నారు. సొరేన్ ప్రమాణస్వీకారోత్సవం మొరబది గ్రౌండ్ లో జరుగనున్నది.జార?ండ్ లో ఇండియా బ్లాక్ కు చెందిన జెఎంఎం 34, కాంగ్రెస్ 16, ఆర్ జెడి నాలుగు, సిపిఐ(ఎంఎల్) రెండు సీట్లు గెలుచుకున్నాయి. సొరేన్ గవర్నర్ సంతోష్ కుమార్ గాంగ్వర్ ను కలుసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు.

## తొలి రెండున్నర సంవత్సరాలు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్



న్యూ డిల్లీ నవంబర్ 25 : బిజెపి నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ తొలి రెండున్నర సంవత్సరాలు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన ఈ పదవి చేపట్టడం మూడో సారి. ఈ వార్తను ఆర్ఎస్ఎస్ వర్గాలు వెల్లడించాయి. ఫడ్నవీస్ తర్వాత రెండున్నర సంవత్సరాలు ఏక్ నాథ్ షిండే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారు.

ఈ విషయాన్ని 'దైనిక్ భాస్కర్' తెలిపింది.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు తీర్పు బాధాకరం

### -రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

హైదరాబాద్,నవంబర్25(వుదయం ప్రతినిధి): జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు జీహెచ్ ఎంసీ పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన భూములకేటాయింపులను రద్దు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవపున్నయ్య పేర్కొన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చే విషయంలో సుప్రీం కోర్టు మానవీయ కోణంలో ఆలోచించి తీర్పు ఇవ్వాల్సి ఉండేనని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాల వైఫల్యం, నిర్లక్ష్యం, తప్పుడు విధానాల కారణంగానే ఇలాంటి పరిణామాలు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పు జర్నలిస్టులకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు ఉందని, జర్నలిస్టులు అసంతృప్తి, ఆవేదనకు లోనవుతున్నారని తెలిపారు. జర్నలిస్టులు సమన్వయంతో కమిటీ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఐక్యతను ప్రదర్శించి జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా ప్రయత్నం చేయాలని సూచించారు. గతంలో ఇళ్ళ స్థలాలు పొందిన వాళ్ళకే కాకుండా, ఏళ్ల తరబడి స్థలాలు రాని వారికి వచ్చే విధంగా కమిటీ ప్రయత్నం చేయాలని అన్నారు.

ప్రభుత్వం కూడా వెంటనే న్యాయ నిపుణులను సంప్రదించి భవిష్యత్తులో న్యాయపరమైన అడ్డంకులు రాకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల కేటాయించాలని వారు కోరారు.

# సంపాదకీయం

## కార్మికుల కల సాకారమైన వేళ...

కార్మికవర్గం చేయిచేయి కలిపింది. శ్రేయోభిలాషుల మమకారం తోడైంది. ఇంకేముంది పదేండ్ల నిరీక్షణ ఫలించింది. శ్రామికుల కల సాకరమైంది. ఆదిలాబాద్ జిల్లాలో సీఐటీయూ భవన నిర్మాణం పూర్తయింది. ఈనెల 28న సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు కామ్రేడ్ బృందాకారత్ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఆ రోజున కార్మికులు కదం తొక్కేందుకు సిద్ధమవుతున్నారు. ఎదులాపురం ఇక ఎరుపెక్కనుంది. తమ హక్కుల సాధనతో పాటు కార్మిక, కర్షక, సామాజిక ఐక్య పోరాటాలను ముమ్మరం చేయడానికి భవనం వేదిక కానుంది. పాలకుల విధానాలపై పోరాడే ఎవరికైనా ఇది నిలయంగా ఉంటుంది. సరిగ్గా పదేండ్ల కిందట 2014 సెప్టెంబర్ 22న ఈ భవనానికి శంకుస్థాపన జరిగింది. ఆ ఏడాదిలోనే భవనం పూర్తి చేయడానికి ప్రయత్నించినప్పటికీ సఫలం కాలేదు. నాటి పరిస్థితుల్లో ఒక ఫ్లోర్ పూర్తిచేసుకుని రెండు ఆఫీస్ రూములు నిర్మించి కార్యాలయాన్ని వనిలోకి తీసుకురాగలిగాం. జిల్లాల విభజనతో ఉమ్మడిగా ఉన్న ఉద్యమం నాలుగు జిల్లాలుగా విడిపోవడం.. తదనంతరం జరిగిన వివిధ పరిణామాల నేపథ్యంలో భవన నిర్మాణం అనుకున్న విధంగా పూర్తి కాలేకపోయింది. అయినప్పటికీ ఈ భవనం ఆర్టీసీ కార్మికుల యాభైరోజుల సమ్మెకు వేదికైంది. పోరుబాట పట్టిన కుండిషేకుగూడ ఆదివాసులను అక్కున చేర్చుకుంది. సీసీఐ సాధన పోరాట కమిటీ ఇక్కడే రూపుదాల్చింది. కార్మిక, కర్షక పోరాటాలకు కేంద్ర బిందువైంది. ఈ మధ్యకాలంలో జిల్లా పర్యటనకు వచ్చిన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, సీఐటీయూ ఆల్ ఇండియా కోశాధికారి కామ్రేడ్ ఎం.సాయిబాబు ప్రోత్సహించిన తీరు మాలో స్థైర్యాన్ని నింపింది. మరోమారు బిల్డింగ్ నిర్మాణం వైపు దృష్టి సారించేందుకు ఊతమిచ్చింది. పార్టీ జిల్లా ఇన్‌చార్జి కామ్రేడ్ బండారు రవికుమార్ ప్రతినిధ్యం వహిస్తూ, అందిస్తున్న సలహాలు, సూచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ రోజువారిగా ఆన్‌లైన్ సమావేశం నిర్వహించి ప్రోత్సాహం అందించడం పనిచేయడానికి దోహదం చేశాయి. యావత్తు జిల్లా ఆఫీస్‌బేరర్స్ అందరూ బిల్డింగ్ నిర్మాణం తమ భుజ స్కందాలమీద వేసుకొని పూర్తి చేయడానికి సంకల్పించారు. సహజంగానే పోరాటాల్లో అందరికీ ఆదర్శంగా నిలిచే అంగన్వాడీ యూనియన్ బిల్డింగ్ నిధుల సేకరణలో కూడా అదే స్ఫూర్తిని కన బరిచింది. తదుపరి ఆశా యూనియన్ అండగా నిలిచింది. మహిళలకు అవకాశాలిస్తూ..ప్రోత్సాహం అందిస్తే పట్టు దలతో ఎంతటి కఠిన ఫలితాలైనా అవలీలగా సాధిస్తారనడానికి ఈ రెండు రంగాల్లోని మహిళా కామ్రేడ్స్ ఉదాహరణగా నిలిచారు. గ్రామపంచాయతీ, రిమ్స్ తదితర సంఘాలు అన్ని తమ శక్తికి తగ్గట్టు ఆర్థిక సహకారమందించాయి. కార్మికవర్గాన్ని అక్కున చేర్చుకున్న దాతల సహకారం తోడై భవన నిర్మాణం పూర్తి చేసుకోగలిగాం. చివరి శ్వాసవరకు ఎర్రజెండానే ఆయువుపట్టుగా జీవించి అమరుడైన కామ్రేడ్ బాశెట్టి మాధవ రావు పేరు ఈ భవనానికి పెట్టాలని నిర్ణయించాం. ఈ భవనాన్ని పోరాటాలకు నిలయంగానే కాకుండా ఒక విజ్ఞాన కేంద్రంగా నడపాలని సీఐటీయూ భావించింది. బాశెట్టి మాధవరావు 1978లో ఆదిలా బాద్‌లో కార్మిక సంఘాన్ని స్థాపించారు. కట్టెలు మోసేవారి నుండి మొదలుకొని సినిమా కార్మికులు, హమాలీ, రిక్షా తదితర సంఘాల్ని నిర్మించారు. అగ్రకులంలో పుట్టినా అణగారిన ప్రజల హక్కుల కోసం ఉద్యమించారు. నిరాడంబర జీవితానికి మారుపేరుగా నిలిచి మరణించే వరకు సైకిల్‌పైనే తన ప్రయా ణం సాగించారు. వ్యాపార కుటుంబం నుండి వచ్చినా ఆయన అటువైపు వెళ్లకుండా పేదల అభ్యు న్నతి కోసం అహర్నిశలు శ్రమించారు. దోపిడీలేని సమసమాజ స్థాపనే తన లక్ష్యంగా మరణించే వరకు ఎర్ర జెండాను వదల్లేదు. సమాజాన్ని రాజకీయ చైతన్యం చేయాలనే సంకల్పంతో ప్రజాశక్తితో పాటు ఇతర పత్రికలు, మ్యాగ్జిన్‌లను అభ్యుదయ వాదులు, పాఠకులు, ప్రజలకు చేరవేశారు. ఈ వృత్తినే తన ఇంటి పేరుగా మార్చుకొని 'పేపర్ మాధవరావు'గా పేరు గడించారు. అందుకే అయన విజ్ఞాన ప్రధాత కాబట్టే ఈ కార్యాలయానికి కామ్రేడ్ బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రం అని నామకరణం చేశాం. ఆయన ఆశ యాలకు అనుగుణంగా భవిష్యత్తులో ఈ కార్యాలయం పనిచేయనుంది. ఆయన ఉద్యమ సహచరుడు ఏడు పదుల వయసులోనూ నవయువకుడిలా ఉద్యమ రణం సాగిస్తున్న కామ్రేడ్ బండి దత్తాత్రి కార్యా లయ నిర్మాణ పనులు దగ్గరుండి పూర్తిచేయించారు. మరో ఉద్యమ సహచరుడు కామ్రేడ్ లంక రాఘ వులు తనవంతు సహకారమందించారు. ఈ కార్యాలయం ప్రారంభానికి విచ్చేస్తున్న మాజీ ఎంపీ మిడియం బాబురావు, సాయిబాబు, మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు, పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్‌లకు కామ్రేడ్ మాధవరావుతో ప్రత్యక్ష ఉద్యమ అనుబంధం ఉంది. ఉద్యమాలే ఊపిరిగా.. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా జీవిస్తున్న ఇలాంటి నాయకులు కార్యాలయం ప్రారంభోత్స వానికి రావడం జిల్లాలో భవిష్యత్తు ఉద్యమాలకు మరింత ఊతమిస్తుంది. కొండలను సైతం పిండి చేయగల సామర్థ్యం కలిగిన శ్రామికులు తలుచుకుంటే కానిది ఏముం టుంది..? ఖర్చుతో కూడుకున్న పని మనతో సాధ్యం అవుతుందా? అని ఆలోచిస్తున్న సందర్భంలో కార్మికవర్గం తామున్నామంటూ భరోసా కల్పించింది. బిల్డింగ్ నిర్మాణం ప్రారంభించాలని నిర్ణయించి నప్పుడు సీఐటీయూ దగ్గర రోజువారి కార్యకలాపాలకు సైతం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. కానీ, కార్మికుల మీద ఉన్న ప్రగాఢ విశ్వాసమే నాయకత్వాన్ని ముందుకు నడిపించింది. కార్మికులు చేస్తున్న రంగాల్లో నెలల తరబడి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న దుస్థితి. ఇలాంటి సమయంలో కూడా భవన నిర్మాణం తమదిగా భావించి విరివిగా విరాళాలు అందించారు. వారి దగ్గర లేకుంటే ఇతరుల దగ్గర అప్పు తీసుకుని మరీ బిల్డింగ్‌కు తమ వంతు చేయూతనందించారు. అందరి కృషితో ఐక్య పోరాటాలకు కేంద్రబిందువైన సీఐటీయూ కార్యాలయ నిర్మాణం పూర్తయింది. కార్మికుల కల సాకారమైంది. ఇక భవిష్యత్తు ఉద్యమాలకు వేదికగా మారనుంది. భవవ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు, విప్లవ జేజేలు.

# ప్రతి పౌరునికి సమ న్యాయం జరగాలి

నవంబర్ 26 ప్రత్యేకతను సంతరించుకుంది. దీనిని జాతీయ "న్యాయ దినోత్సవం"గా జరుపు కుంటున్నారు. భారత రాజ్యాంగ ఆమోదిత దినంగా జరుపుకునే ఈ దినాన్ని రాజ్యాంగ దినోత్సవమని, సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారు. పొట్టకూటికోసం, వ్యాపారం పేరుతో, మన దేశంలో అడుగు పెట్టిన శ్వేత జాతీయులు, చివరకు మన దేశాన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా చేసుకోగా, సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత మాత స్వేచ్ఛా వాయువులు పీల్చ గలిగింది. స్వయం పాలనాధి కారాన్ని దక్కించుకున్న దేశంలోని అన్ని మతాలు, తెగలు, నిమ్న దళితులు, గిరిజనులు, వెనుక బడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వ భౌమాధికారాన్ని దక్కించు కొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది.రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలు గుల్లో సర్వసత్తాక సౌర్వభౌమా ధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేకదేశాలు రాజ్యాంగాలను రచించాయి. అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదివాసీలు, దళితులు, అణగారిన, పీడనకు గురైన వర్గాలు... తదితరులు ఎందరో ఉన్నారు. సదరు వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన నిస్సందేహంగా ఒక పెద్ద సవాలే. ఇందుకు భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసు కోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టు బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్దం చేశారు. రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభిం చాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల




రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు.2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్క రించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్ధార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతిరాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్... మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను

స్వాతంత్ర్య సమర యోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా... రాజ్యాంగ దినోత్సవం నిర్వహించ లేదు.అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ రాజ్యాంగం ఏర్పడిన 66ఏళ్ల తర్వాత తొలిసారిగా రాజ్యాంగ ఆమోదిత దినోత్సవాన్ని నవంబర్ 26, 2015న జరుపుకుంది. ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపు కోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అలా 26న రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు కనుకనే ఏటా ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నాం. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయవ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగా హనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయవవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హెూదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగుతున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నా రనేది వాస్తవం. అయితే న్యాయ వాద వృత్తిలో ఉన్న వారంతా చట్టబద్ధముగా సమస్యలను పరిష్కరించు కోవాల్సిందిగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన అవసరము ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసము పెంపొందించ


రామ కిష్టయ్య సంగన భట్ల...

గలగాలి. భాదితుల హక్కులను కాపాడటం.తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కృషి జరగాలి. అప్పుడే న్యాయ పరిరక్షణ సాకారం అవుతుంది.

# శ్వేత విప్లవ పితామహుడు డా: వర్గీస్ కురియన్


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

అందాల పాపను చూసి "అముల్ బేబీ" అని ముద్దుగా పిలవడం మనకు అలవాటు. అముల్ బ్రాండ్ అంటే తెలియని భారతీయులు ఉండరు. అంతటి మహత్తర అముల్ సృష్టికర్త వర్గీస్ కురియన్‌ను గుర్తు చేసుకోవడం మన కనీస కర్తవ్యం. భారత శ్వేత విప్లవ పితామహుడు (ఫాదర్ ఆఫ్ వైట్ రెవొల్యూషన్) డా: వర్గీస్ కురియన్ జన్మదినం 26 నవంబర్ రోజున ప్రతి ఏట దేశవ్యాప్తంగా "జాతీయ క్షీర దినోత్సవం లేదా నేషనల్ మిల్క్ డే" పాటించుట ఆనవాయితీగా మారింది. పాలు, పాల ఉత్పత్తుల్లో పోషక విలువలు, నిత్యం పాలు తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, పాల ఉత్పత్తులను పెంచే మార్గాలు, పాడి పరిశ్రమల లాభసాటి నిర్వహణ, పాల ఉత్పత్తిదారులను కొనియాడడం, పాడి పరిశ్రమను వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా రైతులకు పరిచయం చేయడం లాంటి ప్రధాన అంశాలను ప్రచారం చేయడమే లక్ష్యంగా జాతీయ క్షీర దినం వేదికలను వినియోగిస్తారు.

'అముల్ డైరీ' సృష్టికర్త డా: వర్గీస్ కురియన్:

భారత్‌లో శ్వేత విప్లవానికి నాంది పలికిన డా: వర్గీస్ కురియన్ కృషితో నేడు పాల ఉత్పత్తుల్లో మన దేశాన్ని అగ్ర స్థానంలో నిలిచింది. కోట్ల పేద రైతుల కుటుంబాల దృష్టిని పాడి పరిశ్రమ వైపుకు మరల్చి, వారి కుటుంబాల్లో/జీవితాల్లో వెలుగులు నింపి, పాల ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేసి, భారతీయుల ఆరోగ్యాలను కాపాడిన మహెూన్నతుడిగా కురియన్ సేవలను కొనియాడాల్సిందే. కురియన్ దూరదృష్టి, దార్శనికత ఫలితంగా "నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు" ఏర్పడడం, దాని వ్యవస్థాపక చైర్మన్‌గానే కాకుండా గుజరాత్‌లో "కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్(అముల్ డైరీ)" స్థాపన, "ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్" స్థాపన, "అల్లహాబాదు సెంట్రల్ యూనివర్సిటీ" వీసీగా పని చేయడం లాంటి అమూల్య సేవలతో తన జీవితాన్ని ఆసాంతం దేశాభివృద్ధికి అంకితం చేశారు. తను చూపిన సహకార పాల ఉత్పత్తుల ఉద్యమం ప్రపంచ దేశాలకు, ముఖ్యంగా అల్పాదాయ దేశాలకు కూడా దారి దీపంగా మారడం హర్షదాయకం.

కోజికోడ్ నుంచి అముల్ దాకా ప్రస్థానం:

దార్శనికుడు, విలక్షణ ఆలోచనాపరుడు, సామాజిక ఔత్సాహికవేత్త, పేదల పక్షపాతి, నిరంతర శ్రామికుడు, మేధావి అయిన వర్గీస్ కురియన్ 26 నవంబర్ 1921న కోజికోడ్, కేరళలో జన్మించారు. అకుంఠిత దీక్షతో సహకార పాల ఉత్పత్తి సంఘాన్ని ఏర్పాటు చేసి, 1946లో అముల్ డైరీ రూపంలో ప్రపంచంలోనే అతి పెద్ద పాల సహకార సంఘాన్ని స్థాపించిన మహానుభావుడు కురియన్. ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన కురియన్ కృషితో పాల ఉత్పత్తిదారులు ఊపిరి పీల్చుకోవడం, పాల ఉత్పత్తులతో తమ జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవడం, పాడి పరిశ్రమను లాభాల బాటన నడిపించడం, మధ్యవర్తుల ఆగడాలను అరికట్టడం, మార్కెటింగ్ సౌకర్యాలు పెంచడం, పాడి రైతులకు దిశ నిర్దేశనం చేయడం లాంటి సత్కార్యాలను సుసాధ్యం చేసిన కురియన్ సేవలు మరువలేనివి. కురియన్ కృషితో ప్రపంచంలోనే అతి పెద్ద "ఆపరేషన్ ఫ్లడ్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కురియన్ చొరవతో దాదాపు 30 సంస్థలు ఏర్పడడం, వాటిని రైతులు/శ్రామిక వర్గాలు నడపడం జరుగుతోంది. అముల్ బ్రాండ్ విజయవంతం కావడంలో వర్గీస్ సేవలే ప్రధానం. కురియన్ కృషిని గుర్తించిన పౌర సమాజం ఆయనకు పద్మశ్రీ, పద్మభూషన్, పద్మ విభూషన్, రామన్‌మెగసెసె, కృషి రత్న, వరల్డ్ ఉడ్ ఫ్రైజ్ లాంటి పురస్కారాలను అందజేశాయి.

జాతీయ క్షీర దినోత్సవ వేడుకలు:

జాతీయ క్షీర దినోత్సవం వేదికగా కురియన్ అమూల్య సేవలను గుర్తు చేసుకుంటూ వారు చూపిన బాటలో నడిచే ప్రయాత్నాలను చేయడం, సదస్సుల నిర్వహణ, పాడి రైతులకు శిక్షణలు, పాలలో ఉన్న పోషక విలువలను ఏకరువు పెట్టడం, పౌర సమాజ ఆరోగ్య పరిరక్షణలో పాడి రైతుల పాత్రను శ్లాఘించడం, పాల సరఫరా శృంఖలాలను పటిష్ట పరచడం, డైరీ పరిశ్రమలను నెలకొల్పడం, విద్యాలయాల్లో యువత/పిల్లలకు పోటీలను నిర్వహించడం, పాల ఉత్పత్తిలో ప్రగతి సాధించిన రైతులను ప్రస్తుతించడం లాంటి పలు అంశాలను చర్చించడం జరుగుతుంది. తల్లి ముర్రు పాలే ఏకైక అమృతాహారంగా మన జీవితాలు ప్రారంభమై, తొలి ఒకటి లేదా రెండేళ్లు రొమ్ము పాలును ప్రధాన పోషకాహారంగా తీసుకొని ఎదిగిన మనిషికి పాల ప్రాధాన్యాన్ని విడమర్చి చెప్పాల్సిన పని లేదు. పాల ఉత్పత్తిదారుల ఆరాధ్య దైవంగా నిలిచిన వర్గీస్ కురియన్ చూపిన దారిలో నడుస్తూ, కుటుంబాల ఆదాయాలను/ఆరోగ్యాలను/సుఖసంతోషాలను పెంచుకుంటూ పాడి పరిశ్రమను అనుబంధ ఆదాయ వనరుగా మార్చుకుంటూ దేశ పౌరుల ముంగిట పాలు, పాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచుదాం, మానవాళి ఆయురారోగ్య శ్రేయస్సుకు క్షీరాన్ని పునాదిగా మార్చుదాం.

# రాజ్యాంగ మూల ప్రతి రూపకర్త

బెనెగల్ నరసింహా రావు భారత దేశంలో దాదాపు తెర మరుగైన వ్యక్తి, కనుమరుగైన పేరు. బి.ఎన్.రావుగా నాడు సుపరిచితులయిన ఆయన భారత రాజ్యాంగం రూపొందిం చిన అసలు వ్యక్తి అని తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులుగా బాబా సాహెబ్ ఎన్నుకోబడిన సందర్భంలో ఆయన అన్న మాటలు... "షెడ్యూల్డ్ కులాల ప్రయోజ నాలను కాపాడు కోవడం అనే ఒకే ఒక్క తలంపుతో వచ్చిన నాకు రాజ్యాంగ అసెంబ్లీలో ఇటువంటి మరింత బాధ్యతా యుతమ్కెన అధికారం చేపట్టమని నాకు అప్పగించా రు. రాజ్యాంగ అసెంబ్లీ నన్ను డ్రాఫ్టింగ్ కమిటీకి సభ్యుడిగా నన్ను ఎన్నుకున్నప్పుడు నేను చాలా ఆశ్చర్య పోయాను. అలాగే అంతకు మించి నేను ముసాయిదా కమిటీకి ఛ్కెర్మన్ గా ఎన్నుకో బడినప్పుడు మరింత ఆశ్చర్య పడ్డాను. ఎందుకంటే అప్పటికే డ్రాఫ్టింగ్ కమిటీలో నాకన్నా మెరుగ్కెన, మరింత సమర్థవంతుల్కెన వారుండటం. అలాగే.. "నాకు ఇచ్చిన క్రెడిట్ నిజంగా నాకు చెందినది కాదు. ఇది కొంతవరకు రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహాదారు సర్ బిఎన్ రావుకు చెందినది, వారు ముసాయిదా కమిటీ పరిశీలన కోసం రాజ్యాంగం యొక్క కఠినమైన ముసాయిదాను సిద్ధం చేశారు". అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 25 నవంబర్ 1949 న రాజ్యాంగ అసెంబ్లీలో తన ముగింపు ప్రసంగంలో పేర్కొనడాన్ని బట్టి నరసింహా రావు ప్రతిభ, గొప్పతనం స్పష్టం అవుతున్నది. రాజ్యాంగ అసెంబ్లీ అధ్యక్షుడు డా. బాబు రాజేంద్ర ప్రసాద్ కూడా రాజ్యాంగ సంతకం రోజున....భారత రాజ్యాంగానికి "ప్రణాళికను దృశ్యమానం చేసి, పునాది వేసిన వ్యక్తి" అని బి.ఎన్.రావు కృషిని కీర్తిస్తూ చేసిన ప్రస్తావన రావు ప్రతిభను తేటతెల్లం చేస్తున్నది. 1887 ఫిబ్రవరి 26న సంప్రదా య బ్రాహ్మణ మేధావుల కుటుంబంలో మంగళూరులో జన్మించి, సివిల్ సర్వీసెస్, న్యాయ శాస్త్ర పారంగ తునిగా పేరెన్నిక గని, బ్రిటిష్ ఇండియా లో న్యాయ మూర్తిగా పని చేసి, అపార అనుభవం గడించి, 1947 లో బర్మా మరియు 1950 లో భారతదేశం యొక్క రాజ్యాంగాలను రూపొందిం చడంలో ప్రధాన పాత్ర పోషించారు.నరసింహా రావు (26 ఫిబ్రవరి 1887 – 30 నవంబర్ 1953) 1950 నుండి 1952 వరకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి అధ్యక్షునిగా ఉన్నారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (1950– 52) లో భారత ప్రతినిధిగా, అధ్యక్షుడిగా పని చేశారు. కొంతకాలం (1944 –45) జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. ఫిబ్రవరి 1952 నుండి మరణిం చే వరకు, హేగ్‌లోని అంతర్జా తీయ న్యాయస్థాన న్యాయ మూర్తిగా పనిచేశారు. తూర్పు బెంగాల్ లోని అనేక జిల్లాల్లో న్యాయమూర్తిగా పనిచేశారు. 1925 లో, అస్సాం ప్రభుత్వం ప్రావిన్షియల్ కౌన్సిల్ కార్యదర్శిగా సుమారు ఎనిమిది సంవత్సరాలు ఈ పదవిలో పనిచేశారు. ఈ విధులతో పాటు, సైమన్ కమిషన్‌కు ఆర్థిక సహాయం కోసం మెమోరాం డాను రూపొందించడం విషయంలో అస్సాం ప్రభు త్వానికి సహకరించారు. వాటర్స్ కమిషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. కలకత్తా హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేశారు. జమ్మూ కాశ్మీర్ రాచరిక ప్రధాన మంత్రిగా ఉంటూ,1945 లో అప్పటి కాశ్మీర్ మహారాజాతో విభేదాలను అనుసరించి ఆయన ఈ పదవికి రాజీనామా చేశారు. సంస్కరణల కార్యాలయంలో ఉండటానికి మరియు రాజ్యాంగ మరియు సమాఖ్య సమస్యలపై పనిచేయడానికి ఇష్టపడగా, గవర్నర్ జనరల్ కార్యాలయంలో కార్యదర్శిగా నియమించ బడ్డారు. రాజ్యాంగ సంస్కరణలపై పనిచేశారు. రావు 1946 లో రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహా దారుగా నియుక్తులు అయినారు. రాజ్యాంగ ముసాయిదా రాజ్యాంగంపై చర్చలో నిమ గ్నమై ఉండగా, హైదరాబాద్ నిజాం మరియు భారత ప్రభుత్వాల మధ్య జరిగిన వివాదంలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి జోక్యం చేసుకో గలదా అనే ప్రశ్నపై సంక్షిప్త సమాచారం సిద్ధం చేయడానికి రావు పనిచేశారు.1946 లో భారత రాజ్యాంగాన్ని రూపొందిం చడంలో రాజ్యాంగ సభకు రాజ్యాంగ సలహా దారుగా బిఎన్ రావు నియ మించ బడ్డారు. ఫిబ్రవరి 1948 లో దాని ప్రారంభ ముసాయి దాను సిద్ధం చేశారు. ఇట్టి ముసాయిదాను 26 నవంబర్ 1949 న భారత రాజ్యాంగ సభ చర్చించింది, సవరించింది మరియు చివరకు స్వీకరించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో తన పరిశోధనలో భాగంగా, 1946 లో, ఆయన యుఎస్, కెనడా, ఐర్లాండ్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌లలో పర్యటించారు, అక్కడ రాజ్యాంగ చట్టంపై న్యాయ మూర్తులు, పండితులు మరియు అధికారులతో వ్యక్తిగత సంప్రదింపులు జరిపారు. ఇతరులలో, అమెరికన్ సుప్రీంకోర్టు జస్టిస్ ఫెలిక్స్ ఫ్రాంక్‌ఫర్టర్‌ను కలిశారు. రాజ్యాంగ సలహా దారుగా అయన తయారు చేసిన ముసాయిదా అక్టోబర్ 1947 లో సమర్పించ బడింది. ఇతర దేశాల రాజ్యాంగాలప్కె తనకు గల విస్తృత పరిజ్ఞానంతో, అలాగే మన దేశంలోని పరిస్థితులప్కె తనకు గల అపార అధికార నైపుణ్యం తో పాటు తన స్వంత పరిపాలనా అనుభవము రంగరించి తన బాధ్యతను సక్రమంగా నెర వేర్చారు రావు. ఈ ముసాయి దాతో పాటు, రాజ్యాంగ అసెంబ్లీ ఏర్పాటు చేసిన వివిధ ఇతర కమిటీలు ప్రతిపాదించినవి పరిగణనలోకి తీసుకో బడ్డాయి. బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 1947 ఆగస్టు 29 న ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసిన రాజ్యాంగ అసెంబ్లీ తీర్మానం, "రాజ్యాంగ సలహాదారుగా రావు తయారు చేసిన రాజ్యాంగం ముసాయిదాను



పరిశీలించ డానికి, అప్పటికే అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయాలను అమలులోకి తెచ్చేందుకు, దానికి సంబంధించిన అన్ని విషయాలను చేర్చడానికి లేదా మార్చుటకు చర్యలు చేపట్టడం జరిగింది. ముసాయిదా కమిటీ మొదటి ముసాయిదాను 1948 ఫిబ్రవరిలో ప్రచురించింది. ముసాయిదాపై చర్చించడానికి, సవరణలను ప్రతిపాదించడానికి భారత ప్రజలకు ఎనిమిది నెలల సమయం ఇవ్వ బడింది. ప్రజల వ్యాఖ్యలు, విమర్శలు మరియు సలహాల వెలుగులో, బిఆర్ అంబేద్కర్ 4 నవంబర్ 1948 న (మొదటి పఠనం) తర్వాత రెండవ పఠనం నిబంధన పరిశీలనకు ఒక సంవత్సరం పట్టింది. మూడు చిత్తుప్రతులు మరియు మూడు రీడింగుల తరువాత, రాజ్యాంగం 26 నవంబర్ 1949 న ఆమోదించినట్లు ప్రకటించ బడింది.ఇక బి.ఎన్. రావే స్వయంగా రాజ్యాంగపు మొదటి విడతగా 243 ఆర్టికల్స్ (వర్గాలు) వ్రాసి రాజ్యాంగ రచనా కమిటీకి అందజేశారు. ఆ కమిటీ సభ్యులు కలసి రావు ప్రాథమికంగా రూపొందించిన 243 ఆర్టికల్స్ ను 315 గా రూపొందించారు. చివరకు 2473 సవరణల తరువాత ప్రస్తుత రాజ్యాంగం యొక్క చివరి రూపం మొత్తం 395 నిబంధనలతో సంతరించుకుని తుది రూపు దాల్చింది. రాజ్యాంగ సలహాదారుగా బి.ఎన్.రావు తయారు చేసిన అసలు ప్రతి (ఒరిజినల్ డ్రాఫ్టింగ్) ఆధారం గానే రాజ్యాంగ రచనా కమిటీ రాజ్యాంగాన్ని తయారు చేసిందని, మార్పులు, చేర్పులు, సవరణలతో రెండవ పఠన దశలో అసెంబ్లీచే ఆమోదింప బడిందని స్పష్టం అవుతున్నది.

## కార్పొరేటర్ ఆకస్మిక తనిఖీ, పారిశుద్ధ కార్మికులకు సూచనలు



సంగారెడ్డి జిల్లా/పటాన్చెరు టౌన్ ,నవంబర్25(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ లోని సీతారామపురం కాలనీలో కార్పొరేటర్ శ్రీ మెట్టు కుమార్ ఆకస్మిక తనిఖీ చేసి పారిశుద్ధ కార్మికుల పనితీరును సోమవారం ఉదయం పరిశీలించారు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో మాట్లాడుతూ పరిశుద్ధ కార్మికులు సమయపాలన పాటించాలని, వారికి కేటాయించిన పరిధిలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

కాలనీవాసుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డివిజన్ కార్పొరేటర్ శ్రీ మెట్టు కుమార్ మరియు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన పటాన్చెరు ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా /పటాన్చెరు నియోజకవర్గం ,నవంబర్25(వుదయం ప్రతినిధి): అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సిద్ధార్థ ఎంక్లేవ్ కాలనీలో శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు.

## చేతి పంపు మరమ్మత్తులేవి



లక్షేటిపేట నవంబర్ 25 :( వుదయం ప్రతినిధి ) – మున్సిపాలిటీలోని స్థానిక లంబాడి తండాలో ఉన్నటువంటి చేతి పంపు గత కొన్ని రోజుల నుండి పని చేయడం లేదని మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి చేతి పంపు ను విప్పి అందులో ఉన్న ఫుట్ బాల్ పని చేయడం లేదని కొత్తది తీసుకొచ్చి మరమ్మతులు చేస్తామని చెప్పి వెళ్ళిపోయారు. ఇప్పటికి నెల రోజులు గడుస్తున్న మున్సిపల్ అధికారులు గాని ఆఫీసు సిబ్బంది గాని అటువైపు చూసిన పాపాన పోలేదు. స్థానికులు మాట్లాడుతూ.. పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ పనులు చేయించడం లో లేదని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## డి ఈ సి జి, డి డి ఐ ఏ ఎల్ వై ఎస్ ఐ ఎస్ కోర్సుల కోసం వాక్ ఇన్ ఇటర్వ్యూ.

### డాక్టర్ దివ్వెల మోహన్ దాస్. నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 25.తెలంగాణ రాష్ట్ర పారామెడికల్ బోర్డు హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం వివిధ పారామెడికల్ కోర్సులకు గాను వాక్ ఇన్ ఇంటర్వ్యూ కొరకు 29-11-2024 నాడు అడ్మిషన్ పొందడానికి ఉదయం 9 గంటల నుండి 1.00%జూఎ% వరకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు %డ% అప్లికేషన్ తో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట కు రాగలరు. కోర్సులు డి ఈ సి జి(27), డి డి ఐ ఏ ఎల్ వై ఎస్ ఐ ఎస్ (13). అభ్యర్థులు దరఖాస్తు తో పాటు అన్ని సర్టిఫికెట్స్ యొక్క జిరాక్స్ కాపీస్ స్వీయ ధ్రువీకరణతో జతపర్చగలరని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ దివ్వల మోహన్ దాస్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అప్లికేషన్ లో తప్పుడు సమాచారం, సంబంధిత సర్టిఫికెట్లు సమర్పించని యెడల అట్టి దరఖాస్తు తిరస్కరించబడుతుందనీ తెలిపారు.

## ట్రాక్టర్ కింద పడి ఐదేళ్ల బాలుడు మృతి

బోథ్, ,నవంబర్25(వుదయం ప్రతినిధి): ట్రాక్టర్ కింద పడి ఐదేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన దహేగాం మండలంలో చోటుచేసుకుంది. దేవాజిగూడకు చెందిన కృష్ణయ్య, వనిత దంపతుల కుమారుడు రిషి (5) ఇంటి సమీపంలో ఆడుకుంటున్నాడు.

అదే సమయంలో అటుగా పత్తి లోడ్తో వస్తున్న ట్రాక్టర్ టైర్ బాలుడి పైనుంచి వెళ్లడంతో రిషి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

## భారీగా తరలివచ్చిన వీరశైవులు, ఘనంగా కార్తీక వాస వనభోజన మహోత్సవ కార్యక్రమం







నంగారెడ్డి జిల్లా/ అమీన్ పూర్ ,నవంబర్25(వుదయం ప్రతినిధి): కార్తీక మాసం పురస్కరించుకొని వీరశైవ లింగాయత్ సమాజం బీరంగూడ ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం బీరంగుడా వద్ద ఏర్పాటు చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వివిధ సంస్కృతి సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఆటవిడుపు కార్యక్రమాలు పాల్గొని సరదాగా ఆనందోత్సవాలతో కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేశారు. వీరశైవ లింగాయత్ సమాజ నాయకులు పాల్గొని ప్రభుత్వం చేపట్టిన కులగనన కార్యక్రమంలో కులము గురించి బిసి-డి సీరియల్ నెంబర్ 115 వీరశైవ లింగాయత్ గా నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. అదేవిధంగా వీరశైవ లింగాయతులు తమ శక్తిని చూపిస్తూ రాజకీయంగా మరియు వివిధ రంగాలలో తమ శక్తిని చూపే బలోపేతం కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా నాయకులు అదికె జగదీశ్వర్ గారు,సులుగుంటి సిద్దేశ్వర్ గారు, కొంకా రాజేశ్వర్ గారు, జయప్రకాష్ గారు, సంతోష్ పాటిల్ , యువజన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు మహిళా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు వీరశైవ లింగాయత్ సమాజం పటాన్చెరువు, రామచంద్రాపురం, ఇస్నాపూర్, బిహెచ్ఈఎల్, సదాశివపేట , బొంతపల్లి, కూకట్పల్లి నాయకులు పాల్గొన్నారు

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్.

### వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగాశెట్టి ప్రసాద్.




నర్సంపేట ,నవంబర్25(వుదయం ప్రతినిధి): వరంగల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ లో ఉచిత హెల్త్ చెకవ్ క్యాంవ్ నిర్వహించినారు. దీనిలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సుమారు 42 మందికి అవసరమును బట్టి బిపి, షుగర్, ఈసీజీ, ఎల్ఐపిఐ, స్కానింగ్, ఇతర మెలైన పరీక్షలు ఉచితంగా నిర్వహించి నట్టు నాగిశెట్టి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వి ఎం జేయుడు మాట్లాడుతూ ఆహార నియమాలు పాటిస్తూ, ప్రతిరోజు నడక, క్రమం తప్పకుండా వ్యాయామం, యోగాసనాలు చేస్తూఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించడం జరిగినది. వరంగల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా రాబోవు డిసెంబర్ ఫస్ట్ ఆంటీ ఎయిడ్స్ డే దినోత్సవం సందర్భంగా మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించబోతున్నామని తెలిపినారు. రక్తదానం మహాదానమని ఆపదలో ఉన్న వారిని ప్రాణాలను రక్షించవచ్చని పిలుపునిచారు. ప్రతిరోజు వాకింగ్లో ఫిట్నెస్ ఆసనాల ట్రైనింగ్ ఇవ్వడం ఏ కాకుండా హెల్త్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మంచి ఆరోగ్య సలహాలు ఇచ్చినడాక్టర్ జయుడుకి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ మరియు కార్యవర్గము ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, కృష్ణ, మోతె ఇంద్రసేనారెడ్డి, పెండెం భాస్కర్, శ్రీకాంత్, వీరారెడ్డి, వెంకన్న, సురేష్, శ్రీనివాస్, పెండెం రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ కి ఎన్నికైన ఉపాధ్యాయుడు



కాసిపేట నవంబర్ 25 (వుదయం విలేకరి)తెలంగాణ మోడల్ స్కూల్ కాసిపేట సైన్స్ ఉపాధ్యాయుడు జాడి ప్రవీణ్ ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2024 లో పాల్గొనడానికి ఎన్నికయ్యారు.ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ ( ఐ ఐ ఎస్ ఎఫ్ ) అనేది విజ్ఞాన భారతి తో కలిసి భారత ప్రభుత్వంలోని సైన్స్ అండ్ టెక్నాలజీ మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ వారు నిర్వహిస్తారు. ఇదినవంబర్ 30 నుండి డిసెంబర్ 3 వరకు నాలుగు రోజులపాటు అస్సాం లోని ఐఐటి గౌహతిలో జరగనుంది. ఈశాన్యంలో తొలిసారిగా అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివాల్ ను నిర్వహించనుంది. ఐ ఐ ఎస్ ఎఫ్ -2024 10 వ ఎడిషన్ సైన్స్, టెక్నాలజీ ఇన్నోవేషన్ ద్వారా దేశ నిర్మాణానికి సైన్స్ విద్యను ఒక సాధనంగా ఉపయోగించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో భాగంగా, ఎడ్యుకేషన్ ఫర్ ఆస్పైరింగ్ ఇండియా – నేషనల్ సైన్స్ టీచర్స్ వర్క్షాప్ ఈవెంట్ కు ఉపాధ్యాయుడు జాడి ప్రవీణ్ ఎంపిక అయ్యారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొనేవారు సైన్స్ ఆధారిత అభ్యాసం లో బోధనా పద్ధతులు ఆవిష్కరణలను పంచుకుంటారు.ఐ ఐ ఎస్ ఎఫ్ యొక్క 10 వ ఎడిషన్ "భారతదేశాన్ని ఎస్%డ%టి నడిచే గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్గా మార్చడం" అనే థీమ్ ను కలిగి ఉంది, ఇది సైన్స్ టెక్నాలజీని పారిశ్రామిక వృద్ధి తో విలీనం చేయాలనే ప్రభుత్వ ఆశయాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ థీమ్ 'మేక్ ఇన్ ఇండియా' 'ఆత్మనిర్భర్ భారత్' వంటి జాతీయ కార్యక్రమాలతో సన్నిహితంగా ఉంటుంది. కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్ బయోటెక్నాలజీ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ను వెలుగులోకి తెస్తుందని జాడి ప్రవీణ్ తెలిపారు ఐ ఐ ఎస్ ఎఫ్ 2024 దేశం యొక్క శాస్త్రీయ విజయాలను జరుపుకోవడమే కాకుండా సహకారం ఆవిష్కరణలకు అవకాశాలను సృష్టిస్తుందని,ఈ వేదిక శాస్త్రవేత్తలు, పరిశ్రమల నాయకులు, విద్యార్థులు ప్రజలను కలిసి సైన్స్ యొక్క పరివర్తన శక్తిని అన్వేషిస్తుందిఈ ఫెస్టివల్ విద్యార్థులకు అగ్రశ్రేణి శాస్త్రవేత్తలతో కనెక్ట్ అవ్వడానికి, సైన్స్ పోటీలలో పాల్గొనడానికి అద్భుతమైన ఆవిష్కరణలను అనుభవించడానికి అవకాశం కల్పిస్తుందని ఉపాధ్యాయుడు జాడి ప్రవీణ్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమంలో అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది అని ఉపాధ్యాయుడు జాడి ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. ఐఐఎస్ఎఫ్ కి ఎంపిక కావడం పట్ల తోటి ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, డీఈవో యాదయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొంచి ఉన్న ప్రమాదం... అదమరిస్తే అంతే సంగతులు

### ప్రమాదం అంచున కడెం డిస్ట్రిబ్యూటరీ కెనాల్ కాలువ.



లక్షెటిపేట నవంబర్ 25 :(వుదయం ప్రతినిధి):– మున్సిపాలిటీ పరిధిలోని మిషన్ కాంపౌండ్ ఏరియాలో చర్చి గేట్ ఎదురుగా రహదారి ప్రక్కన కడెం డిస్ట్రిబ్యూటరీ 37 కెనాల్ పిల్ల కాలువ ప్రమాదపు అంచుల్లో ఉంది. బైపాస్ ప్రధాన రహదారి అయిన మిషన్ కాంపౌండ్ పరిధిలోని రోడ్డు ప్రక్కన కడెం కెనాల్ పిల్ల కాలువకు సరిహద్దులు లేకుండా, మోరి కట్టకుండా అలాగే నిర్లక్ష్యంగా వదిలేశారు.. నిత్యం వివిధ పనులతో విద్యార్థులు, ఉద్యోగస్తులు, వివిధ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు అదే రహదారి గుండా ప్రయాణం చేస్తారు. ఇలాంటి రహదారి పైన కాలువ ప్రమాదకరమైన స్థితిలో ఉండడం వల్ల ఏ కొంచెం పొరపాటున ఆదా మరిచిన పెద్ద ప్రమాదమే జరిగే అవకాశం ఉంది.. ముఖ్యంగా రాత్రి పూట ప్రయాణించే వారికి చాలా ఇబ్బందిగా ఉంటుందని కాలనీవాసులు పేర్కొంటున్నారు.. అధికారుల నిర్లక్ష్యంతో దానిని పట్టించుకోకపోవడంతో పిల్ల కాల్వ కాస్త వ్యర్థంగా మారిపోయి రైతులకు నీరు కూడా అందలేని పరిస్థితి ఉంది.

. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మోరి లాంటి నిర్మాణం చేపట్టి ప్రమాదాలను నివారించాలని పరిసర ప్రాంత కాలనీవాసులు కోరుతున్నారు.. సమస్య పరిష్కరించకుంటే త్వరలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు..

## నిరుపయోగంగా ఓపెన్ జిమ్



లక్షెట్టిపేట నవంబర్ 25 :( వుదయం ప్రతినిధి):– మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నిరుపయోగంగా నీరసించిపోతుంది . పర్యవేక్షణ లోపంతో పరికరాలు మూలనపడుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో ఉత్కూర్ లోని 9 వ వార్డులో ఓపెన్ జిమ్ పరిస్థితి గాలిలో దీపంలా మారింది. నిర్వహణ లేక నిరుపయోగంగా ఓపెన్? జిమ్?ధనిక, పేదా తేడా లేకుండా అందరిలోనూ ఆరోగ్య స్పృహ పెరిగింది. ఉదయం, సాయంత్రాలైతే అంతా మైదానాల బాట పడుతున్నారు. రన్నింగ్, జాగింగ్, యోగాసనాలు వేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. వేల రూపాయలు వెచ్చించి జిమ్‌లకు వెళ్లలేని మధ్యతరగతి వారికోసం వీటిని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఆలోచన మంచిదైనా నిర్వహణ లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నిర్వహణ లోపంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. పిచ్చి మొక్కలతో నిండిపోయిన పరిసరాలు, తుప్పు పట్టి పోతున్న పరికరాలు, మున్సిపల్ అధికారులతో తీరుతో ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బాలల రక్షణ మరియు లైంగిక పునరుత్పత్తి ఆరోగ్య హక్కు లా పై అవగాహన సదస్సు







హైదరాబాద్,నవంబర్25(వుదయం ప్రతినిధి): శ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో అంబటిపల్లిలోని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కమ్యూనిటీకి, పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడి టీచర్లకు, ఆశ వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ లక్ష్మణరావు గారు మాట్లాడుతూ పిల్లలు వారి వారి ప్రాంతాలలో రక్షణ లేకుండా ఇబ్బందుల పాలవుతున్నారని ఎన్నో హక్కులు ఉన్న వాటి ఆచరణ లేకపోవడం వల్ల బాల్యవివాహాలు, బాల కార్మికులు, మొదలుకు సమస్యలు అధికమవుతున్నాయి. ప్రతి ఒక్కరూ క్రింది స్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా దీనిలో అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్ల పాత్ర చాలా ఉందని చెప్పారు. అమ్మాయిలు అందరికీ కనీస వివాహ వయస్సు 18 సంవత్సరాలు పూర్తయిన తర్వాతనే వివాహం చేయాలని తెలియజేశారు. సిడిపిఓ దమయంతి మరియు మెడికల్ ఆఫీసర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ లైంగిక పునరుత్పత్తి మరియు ఆరోగ్య హక్కు గురించి వివరంగా తెలియజేశారు. ముఖ్యంగా కౌమార దశలో అమ్మాయిలు తీసుకోవాల్సిన ఆహారం తెలుసుకోవాల్సిన విషయాలు ఆశ వర్కర్లు మరియు అంగన్వాడి టీచర్లు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలకు చాలామంది గురవుతున్నందు వాటి నుండి దూరంగా ఉండాలని కొత్త కొత్త లింకులను కొత్త వ్యక్తులు నమ్మరాదని తెలిపారు. ప్రస్తుత సమాజంలో కొన్ని వేల కోట్లు సైబర్ మోసం ద్వారా బదిలీ అవుతున్నందున అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో బాల సంక్షేమతి సమితి సభ్యులు విష్ణు, శ్రామిక వికాస కేంద్రం కోఆర్డినేటర్ తిరుపాల్, చైల్డ్ లైన్ సభ్యులు ప్రమీల మరియు హెల్త్ సూపర్వైజర్, అంగన్వాడి సూపర్వైజర్ ఏఎన్ఎంలు మరియు కమ్యూనిటీ లీడర్స్ పాల్గొనడం జరిగింది.

## భారత రాజ్యాంగ దినోత్సవన్ని విజయవంతం చేయాలి

### : పారునంది జలపతి




మానకొండూరు 25(వుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రూపొందించి దేశ ప్రజలకు అంకితమిచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 26(మంగళవారం)న రాజ్యాంగ దినోత్సవన్ని మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహిస్తున్నామని దీనికిగాను మండలంలోని సీనియర్ అంబేద్కర్ లిస్టులు, మేధావులు,అంబేద్కర్ సంఘుల గ్రామ శాఖ అధ్యక్షులు,సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో కోరారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిందని, మన దేశానికి లిఖితపూర్వక రాజ్యాంగం రాయాలని, డాక్టర్ రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చి నప్పటికీ ఎవరూ ముందుకు రాలేదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందుకు వచ్చారని, భారత రాజ్యాంగ రచన సంఘం చైర్మన్ గా 1947 ఆగస్టు 29న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నియమించబడ్డారని అన్నారు. భారతదేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలని ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు భారత రాజ్యాంగాన్ని రాసి ఈ దేశానికి అందజేశారని,దాంతో మనము సర్వసత్తాక, సామ్యవాద, సార్వభౌమాధికార గణతంత్ర రాజ్యాన్ని మనం నిర్మించుకున్నామన్నారు. దీంతో 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, దాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ఒక కొన్ని రోజులుగా రాష్ట్రంలో జాతీయ జెండా వేడుకల్లో కొంతమంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాన్ని పెట్టడం లేదని అన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం గురించి తెలుసుకొని, ప్రజల్లో చైతన్యం చేయుటకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ప్రతి ఇంటికి రాజ్యాంగం పీఠికను ప్రభుత్వం అందజేయాలని, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు తప్పనిసరి చేస్తూ ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.

# అంతర్జాతీయ మహిళా హింసా నిర్మూలనా దినోత్సవం

మహిళా మానవత్వాన్ని మరువకు

ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు

డా.హిప్నో పద్మా కమలాకర్



హైదరాబాద్,నవంబర్25(వుదయం ప్రతినిధి): మహిళా మానవత్వపు పరిమళాలను మరిస్తే నిన్ను నీవు మరచినట్లేనని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. నవంబర్ 25న అంతర్జాతీయ మహిళా హింసా నిర్మూలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరా పార్క్ లో సుభాషిణి, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.మహిళలపై హింసను అరికట్టడానికి, వారి హక్కులను రక్షించడానికి, సమాజం వారి పట్ల మానవత్వాన్ని గుర్తుంచుకోవలసిన అవసరాన్ని మరొక్కసారి స్పష్టంగా తెలియజేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళలు సౌభాగ్యాన్ని సృష్టించే శక్తివంతమైన ఆధార స్తంభాలున్నారు. అయితే, వారిపై హింస వ్యక్తిత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయిని ఆవేదన వ్యక్తంచేశారు.భాగస్వామి వల్ల జరుగు తున్న కుటుంబహింస, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దాదాపు 30శాతం వివాహితలు కుటుంబహింస బాధితులేనన్నారు. లిప్రతి ముగ్గురిలోనూ ఒక మహిళ జీవితకాలంలో ఏదో ఒక దశలో అత్యాచారానికో, వేదింపులకో, శారీరక మానసిక హంసకో గురవుతోందని తెలిపారు.

ఇది కేవలం వ్యక్తుల సమస్య మాత్రమే కాకుండా, సమాజానికే సవాలన్నారు. మహిళల పట్ల మానవత్వం కలిగి ఉండటం అంటే వారిని సమానత్వంతో చూడటమన్నారు. వారి ఆలోచనలకు, అభిప్రాయాలకు విలువ ఇవ్వడం, వారి హక్కులను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ అంశంపై ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు కలసికట్టుగా పని చేయాలన్నారు . మహిళలపై హింస అరికట్టడంలో చట్టాల కంటే ముందు మానవత్వమే మార్గదర్శిగా నిలవాలని తెలిపారు. మహిళలు భయపడకుండా, సురక్షితంగా జీవించే హక్కును గౌరవించడం సమాజం యొక్క కనీస బాధ్యత అని అన్నారు. పవర్ వైపు పైనించి మన హక్కులను కాపాడుకుందామని అన్నారు. ఈ సందర్భంగా "మహిళా మానవత్వాన్ని మరువకు" అనే సందేశంతో అందరికీ విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. జ్యోతి రాజా మాట్లాడుతూ ఈ రోజు మనం ప్రతి కుటుంబంలో, ప్రతి పాఠశాలలో, ప్రతి కార్యాలయంలో మహిళలకు అండగా నిలిచి, హింసకు వ్యతిరేకంగా మన గళం వినిపిద్దాం అన్నారు. వారిని గౌరవించి, వారి సమానత్వ హక్కులకు మద్దతు ఇవ్వడం ద్వారా మానవత్వాన్ని సమాజంలో మళ్లీ స్థిరపరచుకుందాం అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి జ్యోతి రాజా, సుభాషిణి, డాన్సర్ రాజ్యలక్ష్మి, హెూమియోపతి డా.విశాల, గీత,దివ్య, అరుందతి, లలిత, సత్యలక్ష్మి, రేణుకా, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో అక్రమ మైనింగ్ ను అరికట్టాలి



సంగారెడ్డి జిల్లా /పటాన్చెరు టౌన్ ,నవంబర్25(వుదయం ప్రతినిధి): పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో అక్రమ మైనింగ్ ను అరికట్టాలి కేంద్రబొగ్గుగనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని లక్డారం రాళ్ళకత్వ మాధారం గ్రామాలు అక్రమ మైనింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు పర్యావరణానికి తీవ్ర ముప్పు కలుగుతుందని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి గంగాపురం కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది ఆ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఆ గ్రామలను కాపాడాలని మెట్టుశ్రీధర్ కోరారు

## నాగుపల్లి లో ఘనంగాగౌడ్ వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా





దమ్మపేట ,నవంబర్25(వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట(మండలం), నాగుపల్లిలో జరిగిన గౌడ్ సంఘ వన సమారాధన ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ,మాజీ యం ఎల్ ఏ,మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘం పెద్దలు మెచ్చా ను శాలువాతో సత్కరించారు.అనంతరం అందరితో ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు.

ఈ కార్యక్రమంలో కందిమళ్ల లక్ష్మీనారాయణ,మాజి ఎంపీటీసీ అంగోతు భాస్కరరావు ,మాజీ ఉప సర్పంచ్ కందిమళ్ల సర్వేశ్వరావు, యువజన నాయకులు లకావతు ఫణీంద్ర(పండు),మల్లెల చరణ్ గౌడ్,కందిమళ్ల శ్రావణ్ గౌడ్, నాయుడు సురేష్,సింహాద్రి దాసు బాబు,సింహాద్రి యుగంధర్ తదితరులు ఉన్నారు.

# శేర్‌లింగంపల్లి లోప్రజా సమస్యలను పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

శేరిలింగంపల్లి నియోజకవర్గం ,నవంబర్25(వుదయం ప్రతినిధి): లో స్థానిక కార్పొరేటర్ల పనితీరుపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. గడిచిన కాలంలో బి ఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నిక కాబడి తదనంతరం స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. గడచిన పది సంవత్సరములు కొంతవరకు మెరుగైన సేవలు ప్రజలకు అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికార పార్టీలో చేరిన కొందరు కార్పొరేటర్లు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఒక దశలో స్థానిక శాసన సభ్యుని ఆదేశాలను కూడా కొందరు కార్పొరేటర్లు బేకార్ చేస్తున్నారని కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు. పదవులు ప్రజలకు సేవ పనిచేయటానికే అని భావించే శాసనసభ్యులు అరికెపూడి గాంధీకి కొందరు కార్పొరేటర్ల వనితనంతో తలనొప్పులు వస్తున్నాయని పార్టీ క్యాడర్ చర్చించుకుంటుంది. ప్రభుత్వ కార్యక్రమాలు , పథకాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లే కార్యక్రమంలో వారు విఫలమవుతున్నారని చాలామంది భావిస్తున్నారు. కొందరు కార్పొరేటర్లు సొంత వ్యాపారాలతో నిరంతరం బిజీగా ఉండటం తో ప్రజల గోడుపట్టించుకోవటం లేదని వారు భావిస్తున్నారు. మరి కొందరు తమ అనుచరులతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని కొందరు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పనితనం సంగతి దేవుడెరుగు కొందరు కార్పొరేటర్లు వారి వారి డివిజన్లలో స్థల యజమానులు నిర్మాణాలను చేపడితే చాలు వారి మనుషులు గద్దల వలె వాలిపోతున్నారు. ఫ్లోర్ కింత, పర్మిషన్ కింతఅని డిమాండ్ చేసి వసూలు చేస్తున్నారని నిర్మాణదారులు వాపోతున్నారు. ప్రతి పనికి రేటు కట్టి వారి అనుయాయులు సర్కిల్ ఆఫీసులలో తిష్ట వేసి మరి అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక అధికారి వాపోతున్నారు. శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అవినీతికి తావు లేకుండా తన ఇంటినే కార్యాలయంగా మార్చి వివిధ కాలనీవాసులతో బడుగు మరియు బలహీన వర్గాల తో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తున్నారు. డివిజన్ పరిధిలోని సమస్యలపై స్థానిక కార్పొరేటర్ ని కలవకుండా నేరుగా శాసనసభ్యుని కలుసుకొని వారి గోడు వెళ్ళబోసుకుంటున్నారు. శాసనసభ్యులు కలగజేసుకుంటే తప్ప ఎటువంటి కార్యక్రమాలు జరగటం లేదని కొందరి కాలనీవాసులు భావిస్తున్నారు. పూర్తిస్థాయి ప్రజా నాయకునిగా ప్రజావసరాలను గమనిస్తూ అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. కొందరు కార్పొరేటర్లు "వయోభారం"తో ఇంటికే పరిమితమై ప్రజలతో గాని, ప్రజా సమస్యలపై గాని దృష్టి నిలపడం లేదని , కనీసం డివిజన్ కి శాసనసభ్యులు వచ్చినా వారు గైర్హాజరు అవుతున్నారు. శేర్లింగంపల్లి డివిజన్లలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉన్నప్పటికీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నారు. ఎన్నికలకు ముందు హడావుడి చేయడం తప్ప వారి వారి పనితనాన్ని విశ్లేషించుకోవడం లేదు. ప్రజలు నాయకుల నుంచి పెద్దగా ఏమీ ఆశించటం లేదు, మంచి రోడ్లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, సకాలంలో తాగునీరు మాత్రమే వారుఆశిస్తున్నారు. ఒక డివిజన్ నాయకుడు అన్నది చాలా గౌరవమైన బాధ్యత దాన్ని ఎంతవరకు న్యాయం చేస్తున్నామని వారు విశ్లేషించుకోవాలి.

అలా కాని పక్షంలో పార్టీకి, తమకి ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడతాయని గ్రహించటం లేదు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో మీ వైఫల్యాలను వస్త్రాలుగా మార్చి మీపై ప్రయోగించడానికి ప్రతిపక్ష పార్టీలు కాచుకొని కూర్చున్నాయి అన్న సంగతి విస్మరించవద్దు.

# మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె





అశ్వరావుపేట నియోజకవర్గం/దమ్మపేట మండలంలో,నవంబర్25(వుదయం ప్రతినిధి): స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమం ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐదవ విడత విడుదల చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గండుగులపల్లి మొండివర్రె నాగుపల్లి శ్రీరామపురం నాచారం తొట్టిపంపు మొద్దులగూడెం ముష్టిబండ మందలపల్లి మారప్పగూడెం దమ్మపేట మల్కారం పెద్దగొల్లగూడెం పార్కలగండి పట్వారిగూడెం జగ్గారం లింగాలపల్లి గ్రామపంచాయతీలలో పర్యటించి 28 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 28,03,248 /- రూపాయలు 35 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు 12,64,000/- మొత్తంగా 40,67,248 /- రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు మంజూరయ్యాయని వారం రోజుల్లో అన్ని మండలాల్లో పనులు ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# బొడ్రాయికి పూజలు నిర్వహిస్తున్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు





వరంగల్ వెస్ట్, నవంబర్ 25(వుదయం విలేఖరి).వరంగల్ తూర్పు నియోజకవర్గం లోలిశ్రీశ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి సమేత నాభిశిల (బొడ్రాయి) గ్రామ దేవత పంచమ వార్షిక మహోత్సవ ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా బొడ్రాయి (నాభి శిల ) గ్రామ దేవత పండుగలు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామదేవత అందరిని చల్లగా చూసే తల్లి అని రాష్ట్ర, దేశం లోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీతో పాటు బిజెపి తూర్పు నియోజకవర్గం ఐటీ %డ% సోషల్ మీడియా కన్వీనర్ ఇనుముల అరుణ్, డివిజన్ అధ్యక్షులు అంకాల జనార్ధన్, సీనియర్ నాయకులు గొర్రె కోటి,పుప్పాల రాజేందర్, తిగల అమర్ మరియు ఇనుముల రాజు, తాళ్లపల్లి రమేష్, గజ్జల రాములు రేపల్లె స్వర్ణజ, తోటకూరి రాజేశ్వరి, బొల్ల రమేష్, ఎర్రబాక హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన కరాటే విద్యార్థులను అభినందించిన- 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్



వరంగల్ వెస్ట్, నవంబర్ 25(వుదయం విలేఖరి) గోవాలో జరిగిన కరాటే జాతీయ టోర్నమెంట్లో మన రంగశాయిపేటకు చెందిన ఇద్దరు విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించడం అభినందనీయమని 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. ఈ నవంబర్ నెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు గోవాలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్లో రంగశాయిపేట లోని పరమేశ్వర కరాటే అకాడమీకి చెందిన తండ విస్రిత, తాటికొండ సంజయ్ సచిన్ అనే ఇద్దరు కరాటే విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించినందున సోమవారం రోజున 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఆ పిల్లల ఇద్దరినీ శాలువాలతో సత్కరించి అభినందించినారు.

ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు మరియు సెల్ఫ్ డిఫెన్స్ కు కరాటే విద్య ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రంగశాయిపేట ప్రాంతంలో పాఠశాల స్థాయి కరాటే విద్యార్థులు చాలామంది శిక్షణ పొందుతున్నారని వారిని వివిధ టోర్నమెంట్లలో పాల్గొనే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కరాటే శిక్షకులు ప్రోత్సహించాలని కోరారు.

ఇటీవల గోవాలో జరిగిన జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్లో 5 నుండి 13 సం.ల బాలికల ఏజ్ గ్రూపు బ్లాక్ బెల్ట్ విభాగంలో తండ విస్రీత గోల్డ్ మెడల్ ను సాధించిందని, బాలుర గ్రీన్ బెల్ట్ విభాగంలో తాటికొండ సంజయ్ సచిన్ గోల్డ్ మెడల్ ను సాధించారని గుండు చందన పూర్ణచందర్ తెలిపారు. గోల్డ్ మెడల్స్ సాధించిన ఇద్దరు విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, వీరికి కరాటేలో శిక్షణను ఇచ్చిన కోచ్ లు కరాటే మాస్టర్ తూమల పరమేశ్వర్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ చీకటి చిన్న సమ్మయ్య గార్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

# అత్యంత వైభవంగా మానసా దేవి హెూమం...







కుత్బుల్లాపూర్, నవంబర్ 25,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లోని శ్రీ పట్టాభి రామాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని గ్రహదోషాలు, సర్ప దోషాలు, గ్రహపీడలు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక, శారీరక సమస్యలు తొలగి కార్పొరేషన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రగతినగర్ ఆలయ చైర్మన్ చల్లా సుధీర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 25 వరకు అత్యంత వైభవంగా మానసా దేవి హెూమం, బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ ద్వారా మానసా దేవి వైభవ ప్రవచనం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా సినీ నటుడు సుమన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి నర్సారెడ్డి భూపతి రెడ్డి, భవాని రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ చల్లా ఇంద్రజీత్ రెడ్డి, ప్రగతినగర్ గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండవగా విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం

మంథని, ,నవంబర్25(వుదయం ప్రతినిధి): రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో శ్రీ సీతారామస్వామి వారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. గ్రామంలోని పురవీధుల గుండా దేవత మూర్తుల విగ్రహ ప్రతిమల శోభయాత్ర నిర్వహించారు. గ్రామస్థులు స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో యాత్రలో పాల్గొన్నారు. స్వామివారి పాటలపై ఆధ్యాత్మిక భావనతో డాన్సులు చేశారు. శోభయాత్రతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# తప్పుడు ఆరోపణలు చేస్తే తాట తీస్తా మంత్రి సుభాష్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బ్యూరో బోడపాటి వరప్రసాద్

దగాకోరు రాజకీయ నాయకులారా మీ తప్పుడు సలహాలు ఆపండి తప్పుడు సలహాలతో నియోజకవర్గాన్ని ఎన్నాళ్లు తప్పుదోవ పట్టిస్తారు మంత్రి సుభాష్ సూటీ ప్రశ్న రామచంద్రపురం లోని భూ సమస్యల్లో కావాలని నా పేరు వాడుతున్నారు. ఎందుకంటే నా మీద ఆరోపణలు చేస్తే వాళ్ల భూ సమస్యలు తొందరగా తీరుతాయని తప్పుడు సలహాలు ఇస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని మంత్రి సుభాష్ ధ్వజమెత్తరు మంత్రి పై ఆరోపణలు చేయండి వెంటనే మీ మీ సమస్య పరిష్కారం అవుతుందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఆ ల్యాండ్ కి నాకు ఎలాంటి సంబంధం లేదని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. ఇదేవిధంగా గతంలో వైసిపి నాయకులు పిల్లి. సూర్య ప్రకాష్ కూడా నాపై నిరాఆధారిత తప్పుడు ఆరోపణలు చేశారు.

వారికి లీగల్ గా నోటీసులు పంపడం జరిగింది. ఆ నోటీసులు కైనా సమాధానం చెప్పకపోగా ఎలాంటి ఆధారాలు చూపలేకపోయారు. కాబట్టి ఎవరైనా తప్పుడు ఆరోపణ చేస్తే వారిపై సివిల్ మరి క్రిమినల్ చర్యలు తీసుకుంటాం అని వారం రోజుల్లో నాపై ఆరోపణ చేసిన వారు సరైన ఆధారాలతో రండి లేదా చట్టం ప రమైన చర్యలు తప్పదు

# మహా ధర్నాకు కదం తొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు.





మహబూబాబాద్ జిల్లా/(వుదయం ప్రతినిధి) ఈరోజు లగచర్ల ఘటనకు వ్యతిరేకంగా గిరిజనులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు మేఘ్యాతండా నుంచి కదం తొక్కిన పార్టీ శ్రేణులు. సోమవారం మాజీ మంత్రులు రెడ్యానాయక్, మానుకోట బీఆర్ఎస్ అధ్యక్షులు కవిత ల ఆదేశాల మేరకు చిన్నగూడూరు మండలంలోని మేఘ్యాతండా గ్రామం నుంచి మహాధర్నకు సోషల్ మీడియా అధ్యక్షుడు బాధావత్ సురేష్ ఆధ్వర్యంలో సుమారు 50 మందికి పైగా మహాధర్నకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ లంబాడీలపై దాడులు చేసిన ఏ ప్రభుత్వం నిలబడలేదని, నిలబడబోదని భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీ దేనని దిమా వ్యక్తం చేశారు. గెలిసి సంవత్సర కాలం పూర్తికావస్తున్నప్పటికీ పిడికెడు మట్టి కూడా పోయలేకపోయారని ఏదేవా చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను అమలు చేసి కాంగ్రెస్ నాయకులను స్థానిక సంస్థల ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్యానాయక అభిమానులు గ్రామ అధ్యక్షులు భూక్య చిరంజీవి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్, వీరన్న, కృష్ణ, రెడ్డి, రఘు, శ్రీకాంత్, భద్రు, బిక్కు, లాల్ సింగ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

## : ఆకుల సతీష్






కుత్బుల్లాపూర్, నవంబర్ 25,(వుదయం ప్రతినిధి ),సర్వే %అశీ% 227 దుండిగల్ మండలం, బహదూర్ పల్లి నందు 353 ఎకరాల ప్రభుత్వ భూమి 2009 నుంచి ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు అక్రమ రిజిస్ట్రేషన్లు పై చర్యలు తీసుకోవాలని దాదాపు 2000 కోట్ల విలువ చేసే 100 ఎకరాల ప్రభుత్వ భూమి కోర్టు పరిధిలో ఉన్న రెవెన్యూ, ఎస్ ఆర్ ఓ అధికారులు ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని అదేవిధంగా హైకోర్టు లో సరైన కౌంటర్ ఫైల్ చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని, బంధం కుంట బాచుపల్లి సర్వేనెంబర్ 253 చూపిస్తూ బంధంకుంట చెరువు ఎఫ్ టి ఎల్ ఆక్రమించుకొని నిజాంపేట్ మున్సిపల్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా చెరువు లేదని రిపోర్ట్ ఇస్తూ టీ ఎస్ బి పాస్ అక్రమ అనుమతులు ఇవ్వడంపై ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడంపై ఫిర్యాదు చేయడమే కాకుండా తక్షణమే నిర్మాణం నిలిపివేసి, అనుమతులు రద్దు చేయాలని అక్రమ అనుమతులు చెరువులో ఇచ్చిన నిజాంపేట్ మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని చెరువు ను అక్రమించుకొని అక్రమ నిర్మాణం చేస్తున్న విజన్ కన్స్ట్రక్షన్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బాచుపల్లిలో టకిలా పబ్, గోల్డెన్ బ్యారెల్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకోవడం, కార్పొరేషన్ నుంచి సరైన అనుమతులు పొందకుండానే రెసిడెన్షియల్ నిర్మాణంలో కమర్షియల్ కార్యక్రమాలకి వినియోగిస్తున్న నిజాంపేట మున్సిపల్ అధికారులు నోటీసులతో సరిపెట్టుకొని పబ్బులకు సహకరించడంపై ఫిర్యాదు, సరైన పోలీస్ అనుమతులు లేని పబ్బులను తక్షణమే సీజ్ చేయాలని డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ని చంద్రావతిని కోరడం జరిగిందని సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



ముధోల్:25నవంబర్ (వుదయం ప్రతినిధి) మండల కేంద్రమైన ముధోల్ లో కోలి గల్లీలో కన్యసామి మ్యాకోల్ల విలాస్ ఇంట్లో అ య్యప్ప పడిపూజను సో మవారం ఘనంగా నిర్వహిం చారు. గురుస్వాములు ద త్తు,వరగంటి జీవన్ ఆధ్వర్యం లో అయ్యప్ప స్వామి విగ్రహాని కి పాలు, నెయ్యి, వివిధ రకాల పువ్వులతో ప్రత్యేకంగా అలంక రించారు. స్వామియే శరణం.. అయ్యప్ప శరణం అంటూ స్వా ములు భక్తి గీతాలను ఆలపిం చారు. ఈ పడిపూజ కార్యక్ర మానికి మండల కేంద్రమైన ముధోల్ తో పాటు ఆయా గ్రా మాల నుండి అయ్యప్ప స్వా ములు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు. అనంతరం మహా పడిపూ జ కార్యక్రమానికి వచ్చిన స్వా ములందరికీ బిక్షాను ఏర్పాటు చేశారు.ఈ పడిపూజలో స్వా ములు భూమేష్ ,సాయినాథ్, దిగంబర్,వినయ్ తోపాటు అ య్యప్పస్వాములు పాల్గొన్నా రు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



మెదక్, ( 2024 నవంబర్ 25 వుదయం ప్రతినిధి : రామాయంపేట పట్టణ సమయంలో మెదక్ బ్రిడ్జి దగ్గరలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం అయినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం... వ్యక్తి వయస్సు సుమారు 40 – 45 సం.రాలు, మృతుడు బిక్షాటన చేసుకొని జీవించే వాడిలా ఉన్నాడని తెలిపారు. శవాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూం కు తరలించారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుని ఆచూకీ వివరాలు మీకు తెలిసినచో 8712657934 ఎస్సై రామాయంపేట,

8712657933 సీఐ రామాయంపేట గల నంబర్లకు తెలుపగలరు.

# రామన్ హై స్కూల్ విద్యార్థుల విహారయాత్ర



వరంగల్ వెస్ట్, నవంబర్ 25(వుదయం విలేఖరి) రామన్ హై స్కూల్ హనుమకొండ ..వారు ఈరోజు విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలో భాగంగా ఎంతో ప్రసిద్ధి పొందిన కాకతీయుల కాకతీయుల రాజధాని అయిన ఓరుగల్లు కోటను సందర్శించడం జరిగింది. నిరంతరం తరగతి గదిలోని పాటలు బోధించడం కాకుండా విద్యార్థులకు కాకతీయుల కళా తోరణం తో పాటు శిల్ప సౌందర్యాన్ని శిల్పాలపై ఉన్న నాట్య రీతులను సైనిక శక్తిని గజదలాన్ని శిలా శాసనాలను ఏకశిల గుట్ట విశిష్టతను ప్రత్యక్షంగా చూపించడం వల్ల వారికి ఎల్లకాలం గుర్తుండే అవకాశం ఉంటుంది దీనితోపాటు ఆటపాటలతో ఎంతో ఉల్లాసంగా గడపడం జరిగింది విద్యార్థులతో పాటు డైరెక్టర్ పురుషోత్తం సార్ గారు వైస్ ప్రిన్సిపాల్ అనుపమ గారితో పాటు పాల్గొనడం జరిగింది.

# మానుకోట బిఆర్ఎస్ మహాధర్నా కు భారీగా తరలిన బయ్యారం బిఆర్ఎస్ కార్యకర్తలు.



బయ్యారం(వుదయం ప్రతినిధి)నవంబర్ 25.రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ మానుకోట జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఎదుట ధర్నా కు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భారీగా హాజరయ్యారు. ఈ మహా ధర్నా లో కేటిఆర్ మాట్లాడుతూ లగుచర్ల ఘటనలో జైల్లో ఉన్న గిరిజనులను వెంటనే విడుదల చేయాలని వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నా ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ పాలకులు అడ్డుతగులడం సిగ్గుమాలిన చర్య అన్నారు.మానుకోట గిరిజన జాతి తరపున మహా ధర్నా కు మద్దతు గా బయ్యారం గ్రామపంచాయతీ నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నీలారపు సంపత్ యాదవ్, కీర్తి ఉదయ్, రేఖ యాకయ్య, పోతుగంటి గణేష్,యరసంగి పాపయ్య, పోతుగంటి బ్రహ్మచారి,నల్లబోతు వినయ్, బయ్యారం మండల యూత్ కార్యకర్తలు,బయ్యారం టౌన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ శివాలయంలో మహా అన్నదాన



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ /( వుదయం ప్రతినిధి )డోర్నకల్ శివాలయంలో కార్తీకమాసం సందర్భంగా అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం డోర్నకల్ వాయు సేన యూత్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కాలా సుశీల్ కుమార్ జైన్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొత్త యాకయ్య, సాయి సూర్య ,కొత్త కిషోర్ కుమార్, సీతారామరెడ్డి, ప్రవీణ్ ,చింటూ ,మనోజ్, అరుణ్, రాము ,ఉమేష్, కర్ణాకర్ ,వెంకటేష్, ప్రకాశం, తదితరులు పాల్గొన్నారు

# 34 దరఖాస్తులు స్వీకరణ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, ( 2024 నవంబర్ 25 వుదయం ప్రతినిధి : సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్య ల పైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తు లను పరిష్కరించడం లో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు.

ప్రతీ వారం వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఆర్జిదారుల సమస్య లు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 34 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ధరణి 16 పెన్షన్ 3, ఉపాధి కోసం 2 ఇతర సమస్యలు 13 దరఖాస్తులు ఉన్నాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27, 28 తేదీలు జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలి.

## ఆర్ఎంపిల జిల్లా కోకన్వీనర్ జలగం రమేష్,



ఖానాపురం నవంబర్ 25 వుదయం ప్రతినిధి. ఈనెల 27, 28 తేదీలలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు తలపెట్టిన మహా సంకల్ప పాదయాత్రను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా ఆర్ఎంపిల కొ కన్వీనర్ జలగం రమేష్ ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిపిస్టోలోపెట్టిన ఉద్యమకారుల హామీలను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, జార్కండ్ తరహాలో తెలంగాణ రాష్ట్రం ఉన్న ఉద్యమ కారులకు నెలకు 25 వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు రైతులకు ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని తెలిపారు.

# బూర్గంపాడు మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన







పినపాక నియోజకవర్గం ,నవంబర్25(వుదయం ప్రతినిధి): నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బూర్గంపాడు మండలం సారపాకలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తూ గ్రామము మొత్తం తిరిగారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనతోపాటు బూర్గంపాడు మండల ప్రజా పరిషత్ అధికారి జమల రెడ్డి, గ్రామ కార్యదర్శి మహేష్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలోని గాంధీ నగర్ (బొగ్గుసూరా ఏరియా )నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం భాస్కర్ నగర్ ఎస్టి కాలనీనూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం నిర్వహించారు. మరోచోట భాస్కర్ నగర్ నూతనంగా నిర్మించిన సిసి రోడ్లుభాస్కర్ నగర్ (అట్టల ఫ్యాక్టరీ) నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. పాలకేంద్రంనూతనంగా నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,

కార్యకర్తలు, మహిళా నాయకులు, మహిళా కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,మిత్రపక్షనాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# 7 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వర్ధన్నపేట, ,నవంబర్25(వుదయం ప్రతినిధి): అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను వరంగల్ పోలీసులు పట్టుకున్నారు. మట్టేవాడ పోలీసులు సోమవారం వర్ధన్నపేట నుండి వరంగల్ కు అక్రమంగా తరలిస్తున్న ఏడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో పెట్టారు. వరంగల్ ఎమ్మార్వో సమక్షంలో పంచనామా చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ గోపి తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా కార్తీక వనభోజనాలు






కల్వకుర్తి నవంబర్ 25 ((వుద యం ప్రతినిధి ) కల్వకుర్తి పట్టణంలో సోమవారం వాసవి సేవా ట్రస్ట్ కల్వకుర్తి ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా

ఉసిరి చెట్టు నీడలో లక్ష్మీ నారాయణుడికి, శివపార్వతులకు, వాసవి మాత ఇత్యాది దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం సామూహిక వన భోజనాలు చేశారు

వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షులు కొండూరు గోవర్ధన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలోలి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చురామకృష్ణ పాల్గొని వాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారి వనభోజన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని వచ్చే ఏడాది పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులందరూ కలిసి కార్యక్రమం నిర్వహించాలని పేర్కొన్నారు ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

వాసవి సేవా ట్రస్ట్ గౌరవాధ్యక్షులు శివ్వ జగదీశ్వర్, కోశాధికారి నారాయణరాజు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కల్వ మనోహర్ , సత్య సాయి ట్రస్ట్ చైర్మన్ గుబ్బ ఈశ్వరయ్య, కలిమిచర్ల రమేష్, దాచేపల్లి శ్రీనివాసులు, ఉప్పు ఆంజనేయులు, మిర్యాల రాజయ్య, వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదిరే శ్రీనివాసులు, వాస శేఖర్, సంబు ముత్యాలు, గంప శ్రీనివాసులు, యాద శోభన్ బాబు, మరియు ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులను వాసవి ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు

# ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి

**ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష**

**ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధామ్య పథకాలకు జిల్లా అధికారులు ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు లక్ష్యాలను పూర్తిచేసేందుకు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ**





నల్లగొండ నవంబర్ 25(వుదయం ప్రతినిధి): ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధామ్య పథకాలకు జిల్లా అధికారులు ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు లక్ష్యాలను పూర్తిచేసేందుకు కృషి చేయాలని చెప్పారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి అంగన్వాడీలు, పాఠశాలలు, రెసిడెన్సి పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో ఎలాంటి చిన్న లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా తాను కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఆహారాన్ని తనిఖీ చేయడం జరిగిందని, అన్ని పాఠశాలలో సంక్షేమ వచక గృహాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్పాగా నిర్వహిస్తుండడం పట్ల ఆమె అధికారులకు అభినందనలు తెలియజేశారు. మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో జరిగే అన్ని అంశాలపై దృష్టి సారించి ప్రత్యేక చొరవ చూపించాలని అన్నారు. ముఖ్యంగా సంబంధిత శాఖల అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ, టీఎస్ ఐపాస్ కమిటీకి పరిశ్రమల ఏర్పాటుకై వచ్చిన దరఖాస్తులను సమీక్షించి కమిటీ ద్వారా అనుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మండలాల ప్రత్యేక అధికారులు పరిశీలించాలని చెప్పారు. డిఆర్ఓ అమరేందర్, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా ఈ సోమవారం( 52) మంది ఫిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించారు.

# విద్యార్థులు బాగా చదువుకొని సొంత ప్రాంతం తో పాటు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నకిరేకల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి అదనపు తరగతి గదులను ప్రారంభం, విద్యార్థులకు బూట్లు పంపిణీ**

**రాష్ట్ర ప్రభుత్వం విద్యపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనం చార్జీలు పెంపు**

**విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని, చదువుపైనే దృష్టి పెట్టాలి**

**నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం**



నల్లగొండ నవంబర్ 25(వుదయం ప్రతినిధి): దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా, నకిరేకల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి అదనపు తరగతి గదులను ప్రారంభించారు. విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని సొంత ప్రాంతం తో పాటు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం స్థానిక శాసనసభ్యులు విద్యా వాలంటీర్లతో పాటు, ప్రత్యేకంగా టీచర్లను ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. విద్యార్థులు టాయిలెట్స్ ను కోరగా వెంటనే మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనం చార్జీలు పెంచడం జరిగిందని, ఉపాధ్యాయులు విద్య,భోజనం పై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన భోజనాన్ని అందించడంతోపాటు, మంచి విద్యను విద్యార్థులకు అందించాలని అన్నారు. ఇంగ్లీష్ మీడియం లో సైతం విద్యార్థులకు బాగా భోదించాలని, అలాగే అన్ని అంశాలలో నూటికి నూరు శాతం విద్యార్థులను తీర్చి దిద్దాలని, మధ్యాహ్న భోజనానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే డివిజన్ వారిగా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేస్తున్నామని, సమస్యలను కంట్రోల్ ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్లకు తెలియజేస్తే తగు చర్య తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని కోరారు. శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ విద్యాపరంగా నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2 వ స్థానంలో ఉందని, పాఠశాల మరింత అభివృద్ధికి జిల్లా కలెక్టర్ పాఠశాలను దత్తత తీసుకోవాలని కోరారు. నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గొప్పగా తీర్చిదిద్దేందుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి ఆసుపత్రి వారి ద్వారా స్థానిక ఆసుపత్రిలో 3 రోజుల పాటు నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే నకరికల్ ఏరియా ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచిందని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో కండ్లకు సంబంధించి షుగర్, గ్లూకోమా వంటి అన్ని రకాల టెస్టులు చేయడం జరుగుతుందని, కిడ్నీ సమస్య వల్ల కూడా కంటిచూపు సమస్య వస్తుందని, అందువల్ల అందరూ పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు ఉచితంగా కంటి అద్దాలు అందించేందుకు ముందుకు రావడం సంతోషమని అన్నారు. ఉచిత వైద్య శిబిరంతో పాటు, అవసరమైన వారికి ఉచితంగా విటమిన్- ఏ టాబ్లెట్లు అందించేందుకు పుష్పగిరి ఆసుపత్రి వారు ముందుకు రావాలని ఆమె కోరారు. శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ పుష్పగిరి ఆసుపత్రి మంచి కార్యక్రమాలను చేపట్టడం సంతోషమని అన్నారు. ఇప్పటివరకు 25వేల కంటి ఆపరేషన్లు నిర్వహించారని, నకిరేకల్ లో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా ప్రతిరోజు 40 మందికి చొప్పున కంటి ఆపరేషన్లు చేసి ఇంటి దగ్గర దిగబెడతారని, అందువల్ల అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిసిహెచ్ఎస్ మాతృ ,పుష్పగిరి కంటి ఆసుపత్రి నుండి గోవిందా హరి ,తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# ఆర్థికంగా, సామాజికంగా సగరులు ఎదగాలి

**పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ**





హైదరాబాద్,నవంబర్25(వుదయం ప్రతినిధి): నిర్మాణ రంగంలోనే కాకుండా సమసమాజ స్థాపనలో కూడా సగరుల పాత్ర కీలకమని అరికపూడి గాంధీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ లో సగర సంగమం కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనం ప్రారంభోత్సవానికి గౌరవ కార్పొరేటర్ శ్రీమతి రోజా దేవి రంగారావు గారితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాలు అన్ని వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం పాడుతుందని ఆయన అన్నారు. సగరులు జాతి నిర్మాణంలో కీలక పాత్ర అని ఆయన కొనియాడారు. క్రమశిక్షణ మరియు నిబంధనతో సగర కులస్తులు వ్యవహరిస్తూ ఉంటారని ఆయన అన్నారు. సగరుల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు అందరికీ అందాలని ఆయన అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. సమావేశాలు, సభలు, చిన్నచిన్న ఫంక్షన్లు, జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం నిర్మించుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సగరుల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించడానికి సంసిద్ధతను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, సగర ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఆస్కానీ మారుతి సాగర్, ఆస్కానీ కొండయ్య సాగర్, కొమ్ముల రాజేష్ సాగర్, కె.పి రాంసాగర్, రమేష్ సాగర్, కె.పి రాములు సాగర్, సత్యనారాయణ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి సమస్య లేకుండా చూడటమే లక్ష్యం

దుబ్బాక, ,నవంబర్25(వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధి చెల్లాపూర్ రెండవ వార్డ్ లో మంచి నీటి సమస్య ఉందని గ్రహించిన స్థానిక కౌన్సిలర్ గొనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని అడగగానే బోరు కొరకు నిధులు కేటాయించారు.

కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి బోరు బండికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**



సూర్యాపేట నవంబర్ 25(వుదయం) సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి ప్రజల నుండి ఫిర్యాదులను జిల్ల కలెక్టర్ తేజస్ స్వీకరించారు. ప్రజావాణికి 34 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణ ధాతకు సన్మానం



కోదాడ చిలుకూరు నవంబర్ 25(వుదయం ) చిలుకూరు మండల పరిధిలోని ఆచార్యుల గూడెం గ్రామంలో రజకుల ఆరాధ్య దైవం మడేలేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి స్టల దానం చేసిన మైలారి శెట్టి చిన్న ఎలమందయ్య జానకమ్మ దంపతుల చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. దాతలు మైలార్ శెట్టి బిక్షమయ్య కనకమ్మ ల కుమారులు మైలారి శెట్టి కృష్ణయ్య- సుజాత, మైలారి శెట్టి భాస్కర్-రాజేశ్వరి దంపతులు గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడంతో రజకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముసి శ్రీనివాస్, మొలుగురి నాగరాజు, రాంబాబు, బిక్షం, వెంకన్న ,సీతారాములు, రజక కుల పెద్దలు పొరెల్లి శంకర్, సోమశేఖర్, గోపయ్య, రజక సంఘం గ్రామ అధ్యక్షులు పొరెల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం...

- రైతు ముంగిట్లో ప్రజా ప్రభుత్వ సేవలు
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



శంకరపట్నం ,నవంబర్25 (వుదయం ప్రతినిధి): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము రైతు సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిధులు విడుదల చేస్తుందని తెలంగాణ రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు సోమవారం నాడు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహొత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులచే ప్రభుత్వాధికారులు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులను, రాష్ట్ర ప్రజలను విస్మరించిందని, 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి అధికారం కట్టబెడితే, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, రైతు అభ్యున్నతి కోసం, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం నిధులు విడుదల చేస్తూ అమలు కోసం, అహర్నిశలు కృషి చేస్తుందని, అందులో భాగంగా రైతు ముంగిట్లో సేవలందించేందుకు, రైతు ఆర్థిక ఎదుగుదల కోసం, ప్రత్యేక చర్యలు తీసుకుందని, రైతు ఆర్థిక ఎదుగుదల కోసం రైతుకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వము ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసి, రైతులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు పాలకవర్గం అందుబాటులో ఉంటుందని రైతులు ఎలాంటి సమస్య తలెత్తిన పాలకవర్గ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన మండల బీసీ సెల్ అధ్యక్షులు, రైతు నాంపల్లి తిరుపతి రజక హుజరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా, కేశవపట్నం గ్రామానికి చెందిన శంకరపట్నం మండల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తణుకు ప్రభాకర్ పాలకవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,

హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు రైతులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ దంపతులకు జ్ఞాపిక అందజేసిన సోషల్ మీడియా వారియర్ డిబ్బి. శ్రీనివాస్



మేడిపల్లి ,నవంబర్25(వుదయం ప్రతినిధి): గత వారం వుదయం దిన పత్రిక లో వెలువడిన అభివృద్ధి పథం లో 18వ డివిజన్ టాప్ అనే వార్త కథనాన్ని ఫోటో ఫ్రేమ్ రూపంలో జ్ఞాపికను సోషల్ మీడియా వారియర్ డిబ్బి. శ్రీనివాస్ సోమవారం కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ దంపతులకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డిబ్బి. శ్రీనివాస్ మాట్లాడుతూ.... 18వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైన అప్పటినుండి కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వార్డు యొక్క రూపురేఖలను మార్చారన్నారు,నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారి మన్ననలు పొందడం కుర్ర. శాలిని శ్రీకాంత్ గౌడ్ కే సాధ్యమని తెలిపారు. వారి పాలన నిస్వార్థ సేవకు అద్దం పట్టేలా ఉందని అన్నారు, రానున్న రోజుల్లో వారు ఇంకా ఉన్నత పదవులు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.



తిరుపతి జిల్లా, చంద్రగిరి, యర్రావారిపాలెం, నవంబర్25 (వుదయం ప్రతినిధి): మండలంలోని బోడవాండ్లపల్లి పంచాయతీ, వలసపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు రాజశేఖర్ నాయుడు తల్లి బోడిపాటి అమృత(70) మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నాయకులతో కలిసి బోడిపాటి అమృత పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

గజ్వేల్, ,నవంబర్25(వుదయం ప్రతినిధి): గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేదలకు సేవచేయడం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణశర్మ అన్నారు. సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ లో వెంకటేశ్వర నర్సింగ్ హోమ్, కాంటినెంటల్ ఆస్పత్రి వారి సహకారంతో యాళ్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కలెక్టర్ కి వినతి పత్రం అందించిన టియూడబ్లియే జే యూ. నాయకులు

-అక్రడేషన్ కార్డ్ కి సంబంధించిన హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేయాలి
-టి యూ డ బ్లియే జే యూ నాయకుల డిమాండ్



సంగారెడ్డి జిల్లా వుదయం దినపత్రిక (నవంబర్ 25) జహీరాబాద్ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కి తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించారు వినతి పత్రం సమర్పించడానికి గల ముఖ్య ఉద్దేశం ఏమిటి అంటే తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకీ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతున్న విషయం తెలిసిందే అందుకోసం తెలంగాణ హైకోర్టు జర్నలిస్టులకు సంబంధించిన అక్రడేషన్ మండల్ పరిధిలో ఉన్న రిపోర్టర్లకు కూడా ఇవ్వాలి ఉర్దూ రిపోర్టర్లకు కూడా సమాన హక్కు కల్పించాలి అని ఇచ్చిన తీర్పుని అమలు చేయాలని శనివారం వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ కరీముద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి మరియు అన్యాయం చేస్తుంది అని పేర్కొన్నారు అందుకే రాష్ట్రవ్యాప్తంగా మీడియా అకాడమీ చైర్మన్ మరియు సంబంధించిన అధికారులకు ఇప్పుడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి కూడా హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేస్తూ ఉర్దూ రిపోర్టర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఎందుకు సంబంధించిన అధికారులు కూడా అనుకూలంగా స్పందించి త్వరలో దీనిపై చర్చించి సంబంధించిన అధికారులతో మాట్లాడి హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేకూర్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో షేక్ అయోగ్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ స్టేట్ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మరియు జిల్లా యూనియన్ సభ్యులు మహమ్మద్ ఘూసోయిడ్డిన్ నిజమి ప్రతినిధి ఏతేమాద్ పేపర్ , గౌరి ప్రతినిధి సియాసత్ , మొహమ్మద్ సలీం ప్రతినిధి సహాఫీ దక్కన్, మహమ్మద్ మాజీద్ రాష్ట్ర సహారా మహమ్మద్ ఫయాజ్, మహమ్మద్ జఫర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు



అలంపూర్ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): జోగులాంబ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కి, జిల్లా వైద్యాధికారికి వివిధ సమస్యల మీద అయిజ అఖిలపక్షం సభ్యులు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఐజ ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన మందులు లేవని, కరెంటు సరిగా లేదని, అలాగే హాస్పటల్లో శుభ్రత, పరిశుభ్రత పూర్తిగా లోపించిందని తెలిపారు కనీసం రోగులకు నీటి వసతి కూడా కల్పించలేని పరిస్థితుల్లో ఆసుపత్రి వర్గాలు ఉన్నాయని తెలిపారు. అలాగే ఐజ కొత్త బస్టాండులో ప్రయాణికులకు నీటి వసతి లేదని ప్రయాణ ప్రాంగణమంతా సిసి రోడ్లు వేయాలని తెలిపారు. ఇంకా మండలంలోని చాలా గ్రామాలకు పల్లెవెలుగు బస్సులు లేవని వాటిని పునరుద్ధరించాలని అఖిలపక్ష కమిటీ నాయకులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చాకలి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి దండోరా ఆంజనేయులు, హనుమంతు, కుర్వ పల్లయ్య , మధుసూదన్ గౌడ్, జయన్న, మాల మల్లిఖార్జున్, స్వామీదాస్, ముని, తదితర నాయకులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీ పథకాలపై గద్వాల సారథి ప్రభుత్వ కళాకారుల ఆట పాట



అలంపూర్ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆరు పథకాలు అమలుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజా విజయోత్సవాల గురించి ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ అరిఫుద్దీన్ సారథ్యంలో అలంపూర్ తహసిల్దార్ మంజుల అధ్యర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా సాంస్కృతిక సారథి అధ్యక్షులు రాహుల్ కళా బృందంచే సోమవారం అలంపూర్ లో పర్యటించారు. ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేసిన ఆరు పథకాలు గురించి ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు 19 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నది. ఇందులో ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ బస్సు ప్రయాణం, 500 రూపాయలకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, 50000 ఉద్యోగాలు, రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ మండలం తహసిల్దార్, ప్రజలు అధికారులు, కళాకారులు కేశవులు, పరమాదేవి, రాహుల్, హజ్రత్ భూపతి, కృష్ణ స్వామి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# కుంగ్ ఫూ లో ప్రతిభ కనబరిచిన సెయింట్ ఆంటోనీ హైస్కూల్ విద్యార్థులు.



హనుమకొండ, నవంబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : తొమ్మిదవ నేషనల్ లెవెల్ ఓపెన్ టు ఆల్ మార్షల్ ఆర్ట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం కాజిపేట్ న్యూ పారడైజ్ ఫంక్షన్ హాల్ లో కరాటే గ్రాండ్ మాస్టర్ ధనరాజ్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ధర్మసాగర్ సెయింట్ అంతోని హైస్కూల్ విద్యార్థులు. కుంగ్ ఫూ కరాటే లో ప్రతిభ కనబరిచరు.

చదువుతోపాటు క్రీడలలో కూడా. తమ అత్యుత్తమ ప్రతిభ కనబరచి. అండర్ 14 స్పారింగ్ విభాగంలో. ఆర్ సందీప్ ఈ కౌశిక్ గోల్డ్ మెడల్, జి. ఈశ్వర్, ఈ. అభినవ్ సిల్వర్ మెడల్, ఈ. సుమిత్ బ్రాంచ్ మెడల్ సాధించారు, సెయింట్ అంతోని హైస్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ దామెర మేరీ. ఆధ్వర్యంలో విద్యార్థులు కుంగ్ ఫూ లో శిక్షణ పొందడం జరిగింది. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను కోచ్ దామెర మేరి నీ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిజబెత్ రాణి. అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జిఎస్ఆర్ దంపతులు.



నవంబర్ 25 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండల పరిధిలోభూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు పద్మ దంపతుల సొంత గ్రామమైన బుద్ధారం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులి మాట్లాడుతూ మాసాలన్నిటిలో కార్తీకమాసానికి ప్రాముఖ్యత ఎక్కువ అందులోను కార్తీకమాసం సోమవారం అనేది చాలా పవిత్రమైనది ఈ రోజున శివుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే దరిద్రాలన్నీ తొలిగిపోతాయినీ వారు అన్నారు. కార్తీక మాసంలో జరిగే శుభకార్యాలు పండుగలు కార్తీక మాసం ముఖ్యంగా శివుడి విష్ణు లక్ష్మీ దేవిల పూజలు అంకితం చేయబడిందని పురాణాలు చెబుతున్నాయని అన్నారు. కార్తీక మాస సోమవారం లో శివుడిని ఆరాధిస్తే ఆయన అనుగ్రహం పొంది సకల పాపాలు తొలగితాయని అదృష్టం కలిసి వస్తుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ (నవంబర్ 25): సంగారెడ్డి జిల్లా వుదయం దినపత్రిక జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన హన్మంత్ పంతులు కుమారుడి వివాహ వేడుకల్లో జహీరాబాద్ శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ లతో కలిసి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, బి ఆర్ ఎస్ నాయకులు రావడంతో కుటుంబ సభ్యులు వారిని శాలువా కప్పి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు మూర్తుజా, వార్డ్ అధ్యక్షులు నరేష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు కష్టాలు



అనంతగిరి, వుదయం( నవంబర్ 25): ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయాల్లో రైతులకు కొత్త కష్టాలు మొదలయ్యాయి అన్నదాతల నుంచి కొనుగోలు చేసిన ధాన్యపు సంచులకు రైతుల పేరున స్లిప్పులు జారీ అవుతుంది దాన్ని సంచికి జత చేయాల్సి ఉంటుంది. మిల్లులకు గోదాములకు పంపించిన తర్వాత కూడా ఏ కేంద్రం నుంచి ఏ రైతు నుంచి కొనుగోలు చేశారనే వివరాలు తెలుసుకునేందుకు వీలుగా సంచులపై రైతు పేరు రాసి జత చేస్తున్నారు. అనంతగిరి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం నుండి స్లిప్పులు సకాలంలో రాక రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలలో పడి కాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొన్నది.

# అయ్యప్ప స్వామి సన్నిధిలో 43వ రోజు అన్నదాన కార్యక్రమం



అనంతగిరి, వుదయం( నవంబర్ 25): తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో లి43,వ రోజు అన్న దాతలుగా సత్యాల ప్రభాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో ని లిఅమ్మగూడెం శ్రీ అయ్యప్ప భక్త బృందంలి వారు వ్యవహరించినారు, కార్యక్రమంలో చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య,యరసాని మన్మధ కుమార్, సత్యాల ప్రభాకర్ స్వామి ఐతనబోయిన వెంకటేశ్వర్లు,పాలిక నరసింహారావు, ఈదుల రాజేష్ తదితరులు,మరియు ఈరోజు సుమారుగ దీక్షా స్వాములు, భక్తులు సుమారుగా 250 మంది భక్తులు పాల్గొన్నారు...

# వెయిట్ లిఫ్ట్ నేషనల్ స్థాయిలో సెలెక్ట్ మాటేటి వంశీకృష్ణ.



నర్సంపేట నవంబర్ 25(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణం గాంధీ నగర్ రామాలయం వీధి నివాసితులు మాటేటి రజిత సాంబయ్యల కుమారుడు వంశీకృష్ణ నవంబర్ 24 రోజున రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ద్వారా ఏర్పాటు చేయబడిన వెయిట్ లిఫ్ట్ క్రీడా రాష్ట్ర స్థాయిలోవెయిట్ లిఫ్ట్ యందు వంద కేజీల బరువు డంబుల్స్ ను ఇచ్చిన సమయం పాటు వెయిట్ లిఫ్ట్ చేసి విజయం సాధించి మూడవ స్థానంలో గెలుపొందినట్టు తెలిపారు. ఈ గెలుపు వల్ల నేషనల్ స్థాయికి సెలెక్ట్ అయినట్టు తెలిపారు. రామప్ప జూనియర్ డిఫెన్స్ కాలేజ్ కరస్పాండెంట్ తిరుపతి, కళాశాల పిడి కమల్ అభినందించారు.

# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ను దర్శించుకున్న రిటైర్డ్ సుప్రీం కోర్టు జడ్జి రిటైర్డ్ పినాకి చంద్ర ఘోస్



అలంపూర్ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ను రిటైర్డ్ సుప్రీం కోర్టు జడ్జి, రిటైర్డ్ ఛైర్మెన్ లోక్ పాల్ ఇండియా, ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎంక్వైరీ కమీషన్ ఛైర్మెన్ పినాకి చంద్ర ఘోస్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, కార్యనిర్వహణాధికారి వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మ వారి స్వామి వారి దర్శనం చేయించి, ప్రత్యేక పూజలు జరిపించి, తీర్థ ప్రసాదాలు అందజేశారని ఆలయాల ఈ ఓ. ఆర్. పురెంధర్ కుమార్ తెలియజేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సంగారెడ్డి జిల్లా వుదయం దినపత్రిక (నవంబర్ 25): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన 1998.1999. సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరూ కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామచంద్రపురం లో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గత 25 సంవత్సరాల క్రితం 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ కలిసి పాత గుర్తింపులు చేసుకున్నారు మరియు తనకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాలు పూర్తి అయిన మేము మిమ్మల్ని పూర్తిస్థాయిలో మర్చిపోయిన సరే మీరు 25 సంవత్సరాల తర్వాత మమ్మల్ని గుర్తించి ఇలాంటి కార్యక్రమం నిర్వహించి మమ్మల్ని ఆహ్వానించడం ఎంతో సంతోషకరం ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు ఇలాంటి సాంప్రదాయాలు గతంలో చదువుకున్న విద్యార్థుల దగ్గర్న మాత్రమే ఉన్నాయి ఇప్పుడు చదువుకున్న పిల్లలకు ఇవన్నీ ఎలాంటి సంప్రదాయాలు లేవు అని పేర్కొన్నారు అదేవిధంగా 25 సంవత్సరాల క్రితం పదో తరగతి పూర్తి చేసుకున్న న్యాయవాది ఓం ప్రకాష్ మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత పదో తరగతిలో చదువుకున్న విద్యార్థులందరూ కలుసుకోవడం చాలా ఆనందంగా కనిపిస్తుంది అదే పేర్కొన్నారు.

నిరంతరం కార్యక్రమం అన్నదానం మరియు ఆటో పాటలు మరియు డాన్సింగ్లతో విద్యార్థులందరూ సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగి దొడ్డి దొడ్డెప్ప



అలంపూర్ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): అయిజ మండలం ఉప్పల గ్రామం రైతు వేదిక దగ్గర మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న రకాలకు బోనస్ 500 రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నదని తెలిపారు. ధాన్యంలో తేమశాతం 17 ఉండాలని తెలిపారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2320 అని, సాధారణ రకం వరి ధాన్యానికి 2300రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజ మండల అధ్యక్షుడు జయన్న, మాజీ సర్పంచులు భాస్కర్ గౌడ్, లక్ష్మన్న, ఏఓ జనార్ధన్, ఏ ఏ ఓ స్వాతి, ఏపీఎం అన్నపూర్ణ, కృపానందం, మాజీ ఎంపీటీసీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిమ్మారెడ్డి, కర్రెన్న, మహేష్, కిరణ్, మైనర్ బాబు, లాల్ గౌడు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సిడిఎమ్ఏ టి.కె. శ్రీదేవిని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటెష్



అలంపూర్ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): హైదారాబాద్ లోని పురపాలక పరిపాలన కార్యాలయములో అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటెష్ సోమవారం సిడిఎమ్ఏ (కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్టేషన్ ) టి కే. శ్రీదేవిని కలసి అలంపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కి సహకరించాలని తెలియజేశారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ అలంపూర్ మున్సీపాలిటీ లో పెండింగ్ లో ఉన్న రోడ్ల, ఇంటీగ్రెటేడ్ మార్కెట్, డివైడర్ పనులు పూర్తి చేపించాలనీ, అదేవిధంగా పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లుబాటు అయ్యేవిధంగా చూడాలని కోరడం జరిగింది. అందుకు శ్రీదేవి తనవంతు సహకారము అందిస్తానని, త్వరలోనే అలంపూర్ కు వస్తానని తెలియజేయడం జరిగిందని మునిసిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ తెలియజేశారు.

# ఉచిత పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



సంగెం నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో జిల్లా పశు ఘన అభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో సోమవారం పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పశుగణ అభివృద్ధి ఆధ్వర్యంలో పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సెమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా పశువైద్యశాలలో, మీకు అందుబాటులో ఉన్న గోపాల మిత్రుల ద్వారా సార్టెడ్ సెమెన్ అందుబాటులో ఉందని ఈ యొక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో 76 పశువులు రాగా 18 ఎదకు రాలేదని, 21 దూడలకు నట్టల నివారణ మందులు, 5 గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. పాడి రైతులకు మినరల్ మిక్షర్, నట్టల ముందు, క్యాల్షియం ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ యం. అనిల్, ఎల్ ఎస్ ఏ శుకృమియా, గోపాల మిత్రులు వీరేశం, కమలాకర్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



గద్వాల నవంబర్ 25(వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు అందాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కోరారు.

# జాతీయం – అంతర్జాతీయం

## సంచులలోకి చెత్త..

### జేబుల్లోకి రూ.23 కోట్లు



తిరువనంతపురం : కేరళను పూర్తిగా చెత్త రహితంగా మార్చాలన్న ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ కలలకు హరిత కర్మ సేన బలం చేకూరుస్తుంది. చెత్త విక్రయం ద్వారా రూ.23.38 కోట్లు ఆర్జించింది. ఈ ఆర్థిక సంవత్సరం అక్టోబర్ 31 నాటికి హరిత కర్మ సేన సభ్యుల ఖాతాల్లోకి రూ.5.70 కోట్లు చేరాయి. గత ఆర్థిక సంవత్సరంలో రూ.9.79 కోట్లు, 2022–23లో రూ.5.08 కోట్లు ఆర్జించింది. 2021 %–% 22లో రూ.2.8 కోట్లు వచ్చాయి. చెత్త రహిత నవ కేరళ లక్ష్యం దిశగా సాగుతున్న మార్గంలో సామాన్య హరిత కర్మ సేన సభ్యుల జీవితాలు కూడా పెరుగుతున్నాయి. హరిత కర్మ సేన సేకరించిన పునర్వినియోగపరచదగిన అకర్బన పదార్థాలను క్లీన్ కేరళ కంపెనీకి అందజేస్తారు. సంస్థ ఆ మొత్తాన్ని ఉత్తమ ధరకు హరితకర్మసేన కన్సార్టియం ఖాతాకు చెల్లిస్తుంది. స్థానిక సంస్థల స్వచ్ఛతా స్థితి ప్రకటనకు సంబంధించి 2021 జనవరి 26 నుంచి హరితకర్మసేన డోర్ స్టెప్ సర్వీస్ ద్వారా సేకరించిన ప్లాస్టిక్ ధరను చెల్లించాలని నిర్ణయించారు. ప్రస్తుతం హరితకర్మసేన సభ్యులు 35,352 మంది ఉన్నారు. 742 స్థానిక సంస్థల్లో డోర్ స్టెప్ సర్వీస్ అమలవుతోంది. హరితకర్మసేన ద్వారా సేకరించిన పునర్వినియోగపరచలేని అకర్బన వ్యర్థాలను రాష్ట్రం వెలుపల ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీలకు అందజేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం చెత్త రహిత చర్యలను పటిష్టం చేయడంతో చెత్తను బయట వేయకుండా వాటిని హరితకర్మసేనకు ఇచ్చే వారి సంఖ్య భారీగా పెరిగింది.



## పేట్రేగిపోతున్న ఇజ్రాయిల్

గాజా : అమెరికా అండ చూసుకుని ఇజ్రాయిల్ అంతకంతకూ పేట్రేగిపోతోంది.మరీ ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడిగా పచ్చి మితవాది డొనాల్డ్ ట్రంప్ మళ్లీ ఎన్నికైన తరువాత నెతన్యాహు యుద్ధోన్మాదం పతాక స్థాయికి చేరుకుంది. అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసిసి) నెతన్యాహును యుద్ధ నేరస్తుడిగా పరిగణించి ,అయన అరెస్టుకు వారెంట్ కూడా జారీ చేసింది. అయినా, డోన్ట్ కేర్ అన్న రీతిలో ఈ ఫాసిస్టు నేత వ్యవహరిస్తున్నాడు.గడచిన 48గంటల్లో ఇజ్రాయిల్ జరిపిన క్రూర దాడుల్లో గాజాలో 120 మంది, బీరుట్‌లో 15 మంది మరణించారు. గాజా స్ట్రిప్ అంతటా ఇజ్రాయెల్ తన సైనిక దాడులను తీవ్రతరం చేసింది. గాజా ఉత్తర కోస్తా తీరాన ఉన్న ఆసుపత్రిపై బాంబుల వర్షం కురిపించింది. ఈ పాశవిక దాడిలో వైద్య సిబ్బంది కూడా గాయపడ్డారు. ఇదిలా వుండగా శనివారం లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 15 మంది చనిపోయారు.

## లోయలో పడిన బస్సు 23 మంది మృతి

అలగోస్ : బ్రెజిల్‌లోని అలగోస్ స్టేట్‌లోని మారుమూల పర్వత రహదారిపై నుండి బస్సు లోయలో పడటంతో 23 మంది మరణించారు. సోమవారం చోటుచేసుకున్న ఈ ఘటనను ప్రాంతీయ అధికారులు ధృవీకరించారు. ఘటనా స్థలంలో 22 మంది మరణించారని, మరొక వ్యక్తి(గర్భిణీ స్త్రీ) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు రెస్క్యూ సేవలు ధృవీకరించాయని అలగోస్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారని బ్రెజిల్ మీడియా తెలిపింది. ఈ ప్రమాదంలో అనేకమంది గాయపడ్డారని తెలిపారు. యునియావో డాస్ పాల్మారెస్ పట్టణానికి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. రాష్ట్ర గవర్నర్ పాలో డాంటాస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో "విషాదం"పై మూడు రోజుల సంతాపాన్ని ప్రకటించారు. సెర్రా డా బారిగా అనే పర్వత ప్రాంతంలో చేరుకోవడానికి కష్టంగా ఉన్న ప్రాంతంలో బస్సు రోడ్డుపైకి వెళ్లింది.

## అదాని అంశంపై జెపిసి

న్యూఢిల్లీ: అదానీ అవినీతిపై చర్చించాల్సిందేనని, జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాల్సిందేనని పార్లమెంటులో పట్టుబట్టాలని ప్రతిపక్షాలు సంకల్పించుకోవడంతో సోమవారం నుండి జరిగే శీతాకాల సమావేశాలు వాడిగా, వేడిగా జరిగే అవకాశముంది. అదానీ వ్యవహారానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ప్రధాని ప్రకటన చేయాలని ప్రతిపక్షాలు ఇప్పటికే డిమాండ్ చేశాయి. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు పార్లమెంట్ అనెక్స్ భవనంలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం ఆదివారం నిర్వహించారు. అదానీ గ్రూప్ అక్రమాలకు సంబంధించిన ఆరోపణలు, అమెరికాలో కేసు, మణిపూర్‌లో ఇటీవల మళ్లీ చోటుచేసుకున్న అల్లర్లు, ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో అవకతవకలు, వక్ఫ్ బిల్లుపై చర్చించేందుకు వీలుగా పార్లమెంటరీ బిజినెస్‌లో దీనిని చేర్చాలని కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. ఢిల్లీ సహా పలు ప్రాంతాల్లో కాలుష్యం, రైలు ప్రమాదాలు వంటి అంశాలపైనా చర్చించాలని డిమాండ్



చేసినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రమోద్ తివారీ మీడియాకు తెలిపారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై చర్చ జరపాలని స్పష్టం చేశామన్నారు. అన్ని అంశాలపై చర్చకు కేంద్రం సిద్ధంగా ఉందని, శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించా లని రాజ్‌నాథ్‌సింగ్ కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు జరగనున్నాయి. నవంబర్ 26న 75వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా 'సంవిధాన్ సదన్' పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించ నున్నట్లు కేంద్రం వెల్లడించింది. మరోవైపు వక్ఫ్ సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఈ నెల 29న తన నివేదికను పార్లమెంట్‌కు సమర్పించే అవకాశం ఉంది. వక్ఫ్ బిల్లుతో సహా మొత్తం 16 బిల్లులను ఆమోదించుకునేందుకు జాబితా చేసింది.

## తొలగని ప్రతిష్టంభన

### కాప్–29 ముసాయిదా ఒప్పందంపై వర్ధమాన దేశాల ఆగ్రహం

బాకూ 'క్లైమేట్ జస్టిస్' పై సంపన్న , పేద దేశాల మధ్య తలెత్తిన ప్రతిష్టంభన చివరి రోజు శుక్రవారం కూడా కొనసాగడంతో దీనిని పరిష్కరించేందుకు కాప్–29 సదస్సు అదనపు సమయం వెచ్చించింది. వాతావరణ మార్పుల విషపూరిత ప్రభావాలను ఎదుర్కొనేందుక్లుటమేట్ జస్టిస్ కింద లక్ష కోట్ల డాలర్లు ఇవ్వాలన్న వర్ధమాన దేశాల డిమాండ్‌ను సంపన్న దేశాలు తిరస్కరించాయి. ముసాయిదా ఒప్పందంలో ఏడాదికి 25 వేల కోట్ల డాలర్లే విదిలించి చేతులు దులిపేసుకోవాలని సంపన్న దేశాలు యత్నించడంతో చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. ప్రతిష్టంభన తొలగించేందుకు చర్చల్లో భాగంగా తాజాగా ఈ సాయాన్ని 300 బిలియన్ల డాలర్లకు పెంచేందుకు యురోపియన్ యూనియన్, అమెరికా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు అంగీకరించాయి. ఈ మేరకు సంబంధిత వర్గాలు శనివారం మీడియాకు తెలిపాయి. ఏడాదికి 250బిలియన్ల డాలర్ల చొప్పున 2035కల్లా 1.3లక్షల కోట్ల డాలర్ల మేరకు నిధిని సమకూర్చగలమని సంపన్న దేశాలు చేసిన ప్రతిపాదన పట్ల వర్ధమాన దేశాలు పెదవి విరిచాయి. ఇటువంటి ప్రతిపాదనలు పేద దేశాలను అవమానపరచడమేనని పేర్కొన్నాయి. దీనిపై వాతావరణ కార్యకర్తలు కూడా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇటువంటి పనికిమాలిన ఒప్పందాలు కుదుర్చుకునే కన్నా అసలు ఒప్పందం లేకపోవడమే మంచిదని, ఇంతకంటే మెరుగైన ఒప్పందం కోసం పోరాడతామని చెప్పారు. ఆ ముసాయిదాపై అంగీకారం కుదరకపోవడంతో సదస్సును కూడా కొద్దిగా పొడిగించారు.



### యుపిలో కాల్పులు

## పోలీస్ తూటాలకు ముగ్గురు ముస్లిం యువకులు బలి



లక్నో : ఉత్తర ప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలోని షాహి జామా మసీదులో సర్వే హింసాత్మకంగా మారింది. సర్వేను తీవ్రంగా వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున గుమిగూడారు. నిరసనకారులపై పోలీసులు ప్లాస్టిక్ బుల్లెట్లు ప్రయోగించడంతో ముగ్గురు ముస్లిం యువకులు ప్రాణాలు కోల్పోయారు. మొరాదాబాద్ డివిజనల్ కమిషనర్ అనన్య కుమార్ మాట్లాడుతూ, కాల్పుల్లో చనిపోయినవారిని నయీమ్, బిలాల్, నిమన్‌లుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులకు కూడా కొందరికి గాయాలయ్యాయని చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు మహిళలతో సహా 15 మందిని అదుపులోకి తీసుకకున్నామన్నారు.

. జమా మసీదు హరిహర ఆలయమని, ఆ ఆలయాన్ని కూల్చేసి మసీదు నిర్మించారని రిషి రాజ్ గిరి అనే వ్యక్తి పిటిషన్ వేయడం, జిల్లా కోర్టు వెంటనే దీనిపై సర్వేకు అడ్వకేట్ కమిషన్ నియమించి,

వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించడం చకచకా జరిగిపోయాయి. అంతే స్పీడుతో అడ్వకేట్ కమిషన్ కూడా మసీదులో సర్వే చేపట్టడం ఉద్రిక్తతలకు దారి తీసింది. ఆదివారం ఉదయం సర్వేకు వచ్చిన వారిని స్థానిక ముస్లిం యువకులు అభ్యంతరం తెలపడంతో పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేసి నిరసనకారులపై నిర్బంధాన్ని ప్రయోగించారు. దీంతో ఘర్షణలు చెలరేగాయి. మసీదులోకి అధికారులు రాకుండా అడ్డుకున్నారంటూ ముస్లిం యువకులపై పోలీసులు ప్లాస్టిక్ బులెట్లు ప్రయోగించారు. ఈ హింసాత్మక ఘటనలకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

## ఎట్టకేలకు ప్రారంభమైన డియుఎస్‌యు ఓట్ల లెక్కింపు

న్యూఢిల్లీ : పోలింగ్ అయిన దాదాపు రెండు నెలల తర్వాత ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ (డి.యు.ఎస్.యు) ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం నార్త్ క్యాంపస్‌లో ప్రారంభమైంది. వాస్తవానికి డి.యు.ఎస్.యు ఫలితాలు సెప్టెంబర్ 28న ప్రకటించాల్సి ఉండగా, ఢిల్లీ హైకోర్టు ఆదేశం కారణంగా వాయిదా పడింది. ఎన్నికల ప్రచారంలో జరిగిన అవకతవకలను తొలగించే వరకు ఫలితాల ప్రకటనను కోర్టు నిలిపివేసింది. నాలుగు సెంట్రల్ ప్యానెల్ పోస్టులకు 21 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అధ్యక్ష పదవికి ఎనిమిది మంది, ఉపాధ్యక్ష పదవికి ఐదుగురు, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ పదవులకు నలుగురు చొప్పున పోటీ పడుతున్నారు. స్టూడెంట్స్ వామపక్ష కూటమి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ), ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎఐఎస్ఎ), ఆర్ఎస్ఎస్ అనుబంధ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి), కాంగ్రెస్ మద్దతుగల నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యుఐ), ఎన్నికలలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అధ్యక్ష పదవి కోసం ఎబివిపికి చెందిన రిషబ్ చౌదరి, ఎన్ఎస్‌యుఐకి చెందిన రౌనక్



ఖత్రి, ఎఐఎస్ఎకు చెందిన సావీ గుప్తా మధ్య హోరాహోరీ పోరు జరుగుతుందని భావిస్తున్నారు. వైస్ ప్రెసిడెంట్ పదవికి, ఎబివిపి నుండి భాను ప్రతాప్ సింగ్, ఎన్ఎస్‌యుఐ నుండి యష్ నందల్ మరియు ఎఐఎస్ఎ నుండి ఆయుష్ మోండల్ పోటీలో ఉన్నారు. కార్యదర్శి స్థానానికి, ఎన్ఎస్‌యుఐకి చెందిన నమ్రత జెఫ్ మీనా, ఎస్ఎఫ్ఐ అభ్యర్థి అనామిక, ఎబివిపి అభ్యర్థి మిత్రవింద కరణ్వాల్ లు పోటీ పడుతున్నారు. జాయింట్ సెక్రటరీ స్థానంలో ఎబివిపి అభ్యర్థి అమన్ కపాసియా, ఎన్ఎస్‌యుఐ అభ్యర్థి లోకేష్ చౌదరి, ఎస్ఎఫ్ఐ అభ్యర్థి స్నేహ అగర్వాల్ లు తలపడుతున్నారు.

## గౌతమ్ అదానీ, సాగర్‌లకు అమెరికా సెక్ సమన్లు

న్యూయార్క్ : సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం రూ.2200 కోట్ల ముడుపులు చెల్లించారంటూ అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (సెక్) చేసిన అభియోగాలపై తమ వైఖరి వెల్లడించాలని కోరుతూ అదానీ గ్రూపు వ్యవస్థాపకుడు, చైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీలకు అమెరికా నుండి సమన్లు అందాయి. ఈ మేరకు అహ్మదాబాద్‌లోని అదానీ శాంతివన్ ఫార్మ్ నివాసానికి, సాగర్ నివాసానికి కూడా సమన్లు వెళ్లాయి. న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ద్వారా అందిన ఈ సమన్లుకు 21 రోజుల్లోగా సమాధానం ఇవ్వాల్సి వుంటుంది. ఒకవేళ సమాధానం ఇవ్వడంలో విఫలమైన పక్షంలో ఫిర్యాదులో పేర్కొన్న రిలీఫ్ కోసం మీకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వబడుతుందని ఆ నోటీసులు పేర్కొన్నాయి. తప్పనిసరిగా కోర్టుకు మీ సమాధానం అందాలని సమన్లు స్పష్టం చేశాయి. అమెరికా న్యాయ విభాగం కోర్టులో దాఖలు చేసిన నేర అభియోగ పత్రం కాకుండా సెక్ విడిగా గౌతమ్ అదానీ, సాగర్‌లపై అలాగే అజూర్ పవర్ గ్లోబల్ ఎగ్జిక్యూటివ్ సిరిల్ కెబనీస్‌పై కూడా కేసు నమోదు చేసింది.

## "డిజిటల్ అరెస్ట్"తో మోసం

నోయిడా : నకిలీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులతో బెదిరించిన సైబర్ నేరగాళ్లు ఒక మహిళ నుండి ?34 లక్షలు తీసుకోని మోసం చేశారు. ఆమెను "డిజిటల్ అరెస్ట్" చేసి మోసం చేశారని అధికారులు ఆదివారం తెలిపారు. ఐదు పాస్‌పోర్ట్‌లు, రెండు డెబిట్ కార్డ్‌లు, రెండు ల్యాప్‌టాప్‌లు, 900 యుఎస్ డాలర్లు మరియు 200 గ్రాముల మాదక ద్రవ్యాలతో కూడిన పార్శిల్ ఆమె పేరు మీద ముంబై నుండి ఇరాన్‌కు పంపుతున్నట్లు మోసగాళ్లు పేర్కొన్నారు. ఆగస్ట్ 8న రాత్రి 10 గంటల ప్రాంతంలో బాధితురాలికి మోసగాళ్ల నుంచి కాల్ వచ్చిందని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఘటనపై గౌతమ్ బుద్ధ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిందని ఇన్‌స్పెక్టర్ ఇన్‌ఛార్జ్ విజయ్ కుమార్ గౌతమ్ తెలిపారు. సెక్టార్–41కి చెందిన నిధి పలివాల్ ఫిర్యాదు మేరకు మోసగాళ్లు ఆమెకు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసి ?34 లక్షలు పంపాలని కోరారు. ఓ నిందితుడు స్కైప్‌లో తనకు కాల్ చేసిన వీడియో కూడా ఉందని, ఆ వీడియోలో పేస్ ఆఫ్‌లో ఉందని పాలీవాల్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితులు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి కూడా రెండు నోటీసులు పంపారని, అందులో బాధితురాలిపై తీవ్ర ఆరోపణలు చేశారని ఇన్‌స్పెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ అంశంపై విచారణ జరుగుతోందని తెలిపారు.

## సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శిగా అనురాగ్ సక్సేనా



న్యూఢిల్లీ : సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శిగా అనురాగ్ సక్సేనా ఎన్నికయ్యారు. మూడు రోజుల పాటు న్యూఢిల్లీలోని హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో జరిగిన సిపిఎం ఢిల్లీ 17వ రాష్ట్ర మహాసభ ఆదివారం ముగిసింది. ఎనిమిది మంది సభ్యులతో కూడిన కార్యదర్శివర్గం, 30 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర కమిటీని మహాసభ ఎన్నుకుంది. రాష్ట్ర కార్యదర్శిగా ప్రస్తుత సిఐటియు రాష్ట్ర కార్యదర్శి అనురాగ్ సక్సేనాను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. కార్యదర్శి వర్గంలో కెఎం తివారీ, పిఎంఎస్ గ్రావాల్, ఆశా శర్మ, సుబీర్ బెనర్జీ, రాజీవ్ కున్వర్, సెబా ఫరూకీ, పివి అనియన్ ఉన్నారు. కార్యదర్శి వర్గానికి ఆహ్వానితుడిగా సిద్దేశ్వర్ శుక్లాను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీలో జెఎన్‌యు విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షురాలు, ఎస్ఎఫ్ఐ ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి ఐషి ఘోష్ కూడా ఉన్నారు. అఖిల భారత మహాసభకు నలుగురు ప్రతినిధులు ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న కెఎం తివారీ రిలీవ్ అయ్యారు. సిపిఎం సమన్వయకర్త ప్రకాష్ కరత్, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ మహాసభకు హాజరై ప్రసంగించారు. మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని, వర్గ పోరాటాలను తీవ్రతరం చేయాలని మహాసభ నిర్ణయించింది.

## విద్వేష, 'చొరబాటు'

### రాజకీయాలకు శృంగభంగం

న్యూఢిల్లీ : విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య విభజన తీసుకొచ్చి రాజకీయంగా లబ్ధిపొందేందుకు బిజెపి నేతృత్వంలోని కూటమి చేసిన ప్రయత్నాలను జార?ండ్ ప్రజలు తిప్పికొట్టారు. 'చొరబాటుదారులు' అంటూ ముస్లిములపై అసత్య ప్రచారంతో జార?ండ్ స్థానిక ప్రజలను రెచ్చగొట్టాలని, తద్వారా ఓట్లు రాబట్టుకోవాలని చేసిన ప్రయత్నాలన్నీ బెడిసికొట్టాయి. నిజమైన సమస్యలు ప్రస్తావించకుండా ప్రజల మధ్య విభజనే లక్ష్యంగా బిజెపి చేసిన ప్రచారాన్ని ఓటర్లు తిరస్కరించారు. బంగ్లాదేశ్ నుంచి వస్తున్న చొరబాటుదారులతో రాష్ట్రానికి పెనుముప్పు ఉందంటూ ఎన్నికల సభల్లో బిజెపి అగ్రనేతలు చేసిన ప్రచారాన్ని పట్టించుకోలేదు. చొరబాటుదారులతో జార?ండ్ గుర్తింపే ముప్పులో పడిందని, జనాభా మార్పులకు గురవుతుందని బిజెపి ప్రచారం చేసింది. గిరిజన మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారని, బలవంతంగా భూములు గుంజుకుంటున్నారని బిజెపి ఆరోపించింది.



# చక్కని ఆరోగ్యం

## జీడిపప్పు తింటే నిజంగా బరువు పెరుగుతారా?



ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు జీడిపప్పులో పుష్కలంగా ఉంటాయి. అయితే కొందరు వీటిని తింటే బరువు పెరుగుతామని వీటికి దూరంగా ఉంటారు. నిజానికి జీడిపప్పు తింటే బరువు పెరగడానికి బదులు తగ్గడానికి ఉపయోగపడే పోషకాలు పుష్కలంగా ఉన్నయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఆరోగ్యానికి నిధిగా భావించే జీడిపప్పు ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, జింక్, ఐరన్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. జీడిపప్పు తింటే బరువు పెరుగుతారని చాలా మంది నమ్ముతారు. ఈ కారణంగా చాలా మంది జీడిపప్పు తినకుండా ఉంటారు. ఇందులో నిజమెంతుందో ఇక్కడ తెలుసుకుందాం..ఆరోగ్యానికి నిధిగా భావించే జీడిపప్పు ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, జింక్, ఐరన్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. జీడిపప్పు తింటే బరువు పెరుగుతారని చాలా మంది నమ్ముతారు. ఈ కారణంగా చాలా మంది జీడిపప్పు తినకుండా ఉంటారు. జీడిపప్పులో ప్రొటీన్లు, మినరల్స్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. దీన్ని తినడం వల్ల గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అయితే జీడిపప్పు తింటే బరువు పెరుగుతారని చెప్పడం పూర్తిగా తప్పు అంటున్నారు నిపుణులు. జీడిపప్పును పరిమిత పరిమాణంలో తీసుకుంటే, బరువు పెరగదు. పైగా బరువు తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. అయితే జీడిపప్పు ఎక్కువగా తింటే మాత్రం బరువు పెరుగుతారు. జీడిపప్పులో విటమిన్లు, మెగ్నీషియం వంటి అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని ఇస్తాయి. ఇవి గ్లూకోజ్ మెటబాలిజంలో కూడా సహాయపడతాయి. ఇందులో ఉండే మెగ్నీషియం బరువు తగ్గించడంలో ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. జీడిపప్పు తినడం వల్ల ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. ఆకలిని అదుపులో ఉంచుతుంది. తద్వారా బరువును మెయింటైన్ చేస్తుంది. జీడిపప్పు జీర్ణవ్యవస్థకు చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచి బరువు పెరగకుండా చేస్తుంది.

## జామ ఆకే కదా అని తీసిపారేయకండి..!

ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో జామ ఆకులను నమలడం ద్వారా అనేక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల్లో ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, డైటరీ మినరల్స్, పొటాషియం, కాపర్, మాంగనీస్ పుష్కలంగా ఉంటాయి. ఉదయాన్నే పరగడుపున జామ ఆకులను నమలడం వల్ల బెల్లీ ఫ్యాట్ తో పాటు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జామ ఆకులను రోజూ తీసుకోవడం వల్ల మధుమేహంలో మేలు చేస్తుంది. బ్లడ్‌షుగర్ అదుపులో ఉంటుంది. దీనిలో ఉండే ఫినోలిక్ రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. జామ ఆకు రసంలో ఉండే యాంటీ హైపర్ గ్లైసెమిక్ లక్షణాలు రక్తంలో చక్కెరను కూడా నియంత్రిస్తాయి. పరగడుపున జామ ఆకులను నమలడం వల్ల జీర్ణక్రియకు మేలు చేస్తుంది. జామ ఆకుల్లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఆకులను నమలడం వల్ల అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ వంటి కడుపు సమస్యలు వచ్చే అవకాశం తక్కువ. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు కూడా జామ ఆకులను ప్రతిరోజూ పరగడుపున తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. జలుబు, దగ్గు, తలనొప్పి, జ్వరం లాంటి చిన్న చిన్న సమస్యలను చాలా సులువుగా అధిగమించేలా రోగనిరోధకశక్తి పెంచుతుంది. జామ ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బీపీ అదుపులో ఉంటుంది. జామ ఆకులను ఉదయాన్నే ఖాళీ కడుపుతో పొట్టతో నమిలితే ఎక్కువ ప్రయోజనాలు శరీరానికి అందుతాయంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఆ ఆకులను రెండు నిమిషాలపాటూ నీటిలో నానబెట్టాలి. ఆ ఆకులపై ఉన్న మురికి పోతుంది. అలా శుభ్రంగా కడిగిన తరువాత రెండు ఆకులను నమలడం



మంచిది. ఆ సారాన్ని మింగేస్తే ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది. జామ ఆకులను ఉదయాన్నే ఖాళీ కడుపుతో పొట్టతో నమిలితే ఎక్కువ ప్రయోజనాలు శరీరానికి అందుతాయంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఆ ఆకులను రెండు నిమిషాలపాటూ నీటిలో నానబెట్టాలి. ఆ ఆకులపై ఉన్న మురికి పోతుంది. అలా శుభ్రంగా కడిగిన తరువాత రెండు ఆకులను నమలడం మంచిది. ఆ సారాన్ని మింగేస్తే ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది. మన చుట్టూ జామ చెట్లు చూస్తుంటాం.చూసినప్పుడు జస్ట్ అలా నాలుగు జామ ఆకులు తీసి నోట్లో వేసింకోండి.. ప్రయోజనాలు ఏంటో అర్థం అయ్యాయి కదా!

## అరటిపండు, యాపిల్ కలిపి తింటే ఏమవుతుందో తెలుసా..?



పోషకాల గనిగా పేరొందిన అరటిపండును ప్రతి ఒక్కరూ ఇష్టంగా తింటారు. అన్ని కాలాల్లోనూ లభించే అరటి పండు ఆకలిని తీర్చడమే కాదు శరీరానికి అవసరమైన సూక్ష్మ పోషకాలనూ అందిస్తుంది. అలాంటిదే మరో ముఖ్యమైన, పోషకవిలువలు అధికంగా ఉండే పండు యాపిల్.. ప్రతిరోజు ఒక యాపిల్ తింటే వైద్యుడి దగ్గరకు వెళ్లాల్సిన అవసరం రాదు అనే నానుడి అందరికీ తెలిసిందే. పండ్లను తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అంది, ఆరోగ్యంగా ఉండగలం అనేది అందరికీ తెలిసిన ఆరోగ్య రహస్యం. అయితే అరటి పండు, యాపిల్ కలిపి తింటే ఏమవుతుందో ఎప్పుడైనా ఆలోచించరా..? రుచిలో ఎంతో మధురంగా ఉండే అరటిపండు విటమిన్లు, ఖనిజాల నిల్వ. ఇది చౌకైన పండ్లలో ఒకటి. అరటిలో ఫైబర్, ప్రొటీన్, ఆరోగ్యకర కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ ఉండటంతో సంపూర్ణ ఆరోగ్యానికి అవసరమైన సమతులాహారం ఈ పండు అందిస్తుంది. ఆపిల్‌లో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, బీటా కెరోటిన్ వంటి అనేక పోషకాలు మంచి పరిమాణంలో ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తాయి. రుచిలో ఎంతో మధురంగా ఉండే అరటిపండు విటమిన్లు, ఖనిజాల నిల్వ. ఇది చౌకైన పండ్లలో ఒకటి. అరటిలో ఫైబర్, ప్రొటీన్, ఆరోగ్యకర కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ ఉండటంతో సంపూర్ణ ఆరోగ్యానికి అవసరమైన సమతులాహారం ఈ పండు అందిస్తుంది. ఆపిల్‌లో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, బీటా కెరోటిన్ వంటి అనేక పోషకాలు మంచి పరిమాణంలో ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తాయి. యాపిల్ పండులో ఉండే విటమిన్ ఎ, సి, క్యాల్షియం, పొటాషియం వల్ల శరీరానికి పోషకాలు అందుతాయి. క్యాన్సర్, మధుమేహం, గుండెకు సంబంధిత వ్యాధులు, అల్జీమర్స్ తదితర వ్యాధులతో పోరాడే శక్తిని యాపిల్ శరీరానికి అందిస్తుంది. రోజూ యాపిల్ తినడం వల్ల అందులోని పెక్టిన్ అనే సాల్యుబుల్ అనే ఫైబర్ పదార్థం చక్కెర స్థాయిలను, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుతుంది. అరటి పండు రోగ శరీర రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇందులో పొటాషియం ఎక్కువగా, సోడియం తక్కువగా ఉంటుంది. ఫలితంగా బీపీ అదుపులో ఉంటుంది. అరటి పండులోని విటమిన్స్, మినరల్స్, ఫైబర్ వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అల్సర్ సమస్యలను సైతం అరటి పండు దూరం చేస్తుంది.



## భోజనం చేతితో తినడం ఆరోగ్యానికి మంచిదేనా?

తెలుగు వారింట భోజనాలంటే నేలపై కూర్చుని.. అరటి ఆకులో పప్పు, అన్నం, వేడివేడి నెయ్యి, ఆవకాయ, చిల్లె గారె, గట్టి పెరుగు, పాయసం, సాంబార్.. ఒకదానిక తర్వాత ఒకటి చేతులతో తీసుకుని నోట్లో పెట్టుకుని ఆరగిస్తుంటే.. ఆ హాయి తినేవాళ్లకే తెలుస్తుంది. కానీ నేడు ఈ దృశ్యం ఎక్కడా కనిపించడం లేదు. ఒకప్పటి సంప్రదాయ భోజనానికి, నేటి లైఫ్‌స్టైల్‌కి చాలా తేడా ఉంది. సాధారణంగా మనం ఆహారాన్ని మన చేతులతో తింటాం. కానీ ఇప్పుడు చెంచాలతో తినడం అంతా ప్రారంభించారు. ఈ పద్ధతి ఇంటా, బయటా.. చిన్నా, పెద్దా అందరూ ఫాలో అవుతున్నారు. చేతులతో తినాలని ఉన్నా ఎదుటివారు ఏమనుకుంటున్నారో? అనే భావనతో స్పూన్లు వాడేవారూ ఉన్నారు. కానీ ఇటీవలి కొన్ని పరిశోధనల ప్రకారం.. పెద్దల సంప్రదాయాన్ని అనుసరించడమే మంచిదని చెబుతున్నాయి. తద్వారా అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చట. చేతులతో తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో ఇక్కడ తెలుసుకుందాం. ఆయుర్వేదం ప్రకారం.. చేతులతో ఆహారం తీసుకోవడం వల్ల మన జీర్ణశక్తి పెరుగుతుంది. అలాగే ఆహారాన్ని వేళ్లతో తాకగానే.. మనం తినడం ప్రారంభించినట్లు మెదడుకు సందేశం వస్తుంది. ఈ సంకేతాల కారణంగా కడుపు, జీర్ణవ్యవస్థ అవయవాలు పనిచేయడానికి సిద్ధంగా ఉంటాయి. అలాగే మనం చేతులతో తినడం ద్వారా మనం ఏమి తింటున్నాము? ఎంత తింటున్నాం? అని తెలుసుకోవడం జీర్ణక్రియకు సహాయపడుతుంది. చేతులతో భోజనం తినడం వల్ల రక్త ప్రసరణకు తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే చేతులతో భోజనం చేసేటప్పుడు వేళ్లు, చేతి కండరాలు బాగా కదులుతాయి. కాబట్టి ఇది శరీరంలో రక్త ప్రసరణకు సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. ముఖ్యంగా చేతులతో ఆహారాన్ని తినడం వల్ల కొన్ని ప్రయోజనకరమైన బ్యాక్టీరియా శరీరంలోకి వస్తుంది. ఈ బాక్టీరియా శరీరంలోని కొన్ని వ్యాధికారక ఇన్ఫెక్షన్ల నుంచి మనలను రక్షిస్తుంది.

ఇది రక్తంలో చక్కెర స్థాయిని కూడా ప్రభావితం చేస్తుంది. ఆహార గ్లైసెమిక్ సూచిక నియంత్రించబడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని ప్రభావితం చేస్తుంది. అంతేకాకుండా తిన్న తర్వాత కడుపు నింపడం మాత్రమే కాదు.. ఆహారాన్ని ఆస్వాదించడం కూడా అంతే ముఖ్యం. అందుకే చేతులతో ఆహారం తీసుకోవడం వల్ల మానసిక సంతృప్తి కలుగుతుందని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. ఇది స్పూన్‌తో తినడం వల్ల కలగదని అధ్యయనాలు వెల్లడించాయి. ఇకపై చేతులతోనే తింటారు కదూ..

## వీటిని ఒక చెంచా తేనెలో కలిపి తీసుకుంటే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?

ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి రకరకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మారుతున్న జీవనశైలి కారణంగా వివిధ రకాల వ్యాధులు వెంటాడుతున్నాయి. కొన్ని హోమ్ రెమీడిస్‌తో అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు. ఉదయపు కొంతమంది టీ లేదా కాఫీతో తమ రోజును ప్రారంభిస్తారు. మరికొందరు నిమ్మరసం తేనెతో కలిపి తాగుతారు. దీని వెనుక ఉన్న ఉద్దేశ్యం శరీరం నుండి అన్ని విషాలను తొలగించడం. అటువంటి పరిస్థితిలో మీరు ఉదయాన్నే తేనెలో నిమ్మరసం కలిపి తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విని ఉంటారు. అయితే తేనె, నల్ల గింజలను (కలోంజి) కలిపి తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మీకు తెలుసా? ఈ నల్ల గింజలను నల్ల జీలకర్ర అని కూడా ఉంటారు. మీరు ఉదయం ఖాళీ కడుపుతో 8-10 కలోంజి గింజలను పొడి చేసి ఒక చెంచా తేనెతో తింటే, అది శరీరానికి ఎన్ని ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. తేనె, కలోంజి గింజలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడంలో



సహాయపడతాయి. దీనితో పాటు, ఇది శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిని కూడా తగ్గిస్తుంది. ఇది గుండెపోటు, ఇతర గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మీరు కూడా ఉదయం నిద్రలేచిన తర్వాత చాలా అలసిపోయినట్లు, నీరసంగా ఉన్నట్లయితే, తేనె, కలోంజి గింజల వినియోగం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది, ఎందుకంటే ఈ రెండూ సహజమైన గ్లూకోజ్, పోషకాల నిల్వాలు ఉంటాయి. ఇవి శారీరక బలాన్ని పెంచడంలో సహాయపడతాయి. చక్కెరతో టీ లేదా కాఫీ తాగే బదులు మీరు కొన్ని కలోంజి గింజలను పొడి చేసుకుని ఒక చెంచా తేనెతో కలిపి తింటే, అది మధుమేహంలో కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇది సహజ గ్లూకోజ్, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ విభాగంలో వస్తుంది.

## డయాబెటిస్ రోగులకు అమృతం

డయాబెటిస్ ఉన్నవారు వెనకాముందు ఆలోచించిన తర్వాత మాత్రమే ఆహారం తీసుకుంటారు. ఎందుకంటే.. ఏ ఆహారం రక్తంలో చక్కెరను పెంచుతుందోనని భయపడుతుంటారు.. అయితే.. పండ్లు ఆరోగ్యానికి మంచివి అయినప్పటికీ.

. రక్తంలో చక్కెరను పెంచే అనేకం ఉన్నాయి. కానీ కొన్ని పండ్లు మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్యౌషధంలా పనిచేస్తాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ శీతాకాలపు పండును తింటే ఆరోగ్యానికి చాలా మంచిదని పేర్కొంటున్నారు.. ప్రస్తుత కాలంలో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా చాలా మంది మధుమేహం బారిన పడుతున్నారు.. అయితే.. డయాబెటిక్ రోగులు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే రక్తంలో చక్కెర పరిమాణం పెరిగి ఆరోగ్యం దెబ్బతింటుంది.. మధుమేహ వ్యాధిగ్రస్తులు పీచుపదార్థాలు అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా



తీసుకోవాలి. మీరు మీ ఆహారంలో ఎక్కువ పండ్లు.. కూరగాయలను చేర్చుకోవాలి. అయితే డయాబెటిస్‌లో ఏ పండ్లు, కూరగాయలు తినాలి? ఇది తెలుసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని పండ్లు తినడం వల్ల డయాబెటిక్ పేషెంట్లలో బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. అందువల్ల పీచుపదార్థాలు, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా శీతాకాలంలో జామ పండ్లు బాగా దొరుకుతాయి.. అందుకే.. దీన్ని శీతాకాలపు పండు అంటారు.. జామపండులో ఎన్నో పోషకాలున్నాయి.. అయితే, డయాబెటిస్‌లో జామపండు తినవచ్చో లేదోనని చాలా మంది డయాబెటిక్ రోగులు సందేహపడుతుంటారు.. జామపండు తింటే రక్తంలో చక్కెర పెరుగుతుందా? జామపండు తినగలిగితే ఎంత తినవచ్చు? పోషకాల పరంగా యాపిల్ కంటే జామ పండు గొప్పది. జామపండు వల్ల కలిగే ప్రయోజనాల కారణంగా దీనిని సంస్కృతంలో 'అమృత' అని కూడా అంటారు.



# సినిమా





## రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' నుంచి థర్డ్ సింగిల్ అప్‌డేట్

ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఆచార్య సినిమా వచ్చిన ఈ సినిమా డిజాస్టార్ అవ్వడంతో వారి ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న గేమ్‌ఛేంజర్ పైనే ఉన్నాయి. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాను సంక్రాంతి? కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. అయితే మూవీ నుంచి ఇప్పటికే టీజర్‌తో పాటు రెండు పాటలను విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా థర్డ్ సింగిల్ అప్‌డేట్‌ను వెల్లడించారు మేకర్స్. ఈ మూవీలోని థర్డ్ సింగిల్‌ను నవంబర్ 28న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ మూవీలో కన్నడ నటుడు జయరాయ్, సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## కచ్చితంగా హిట్ అనుకున్న ప్రతిసారి ఎదురుదెబ్బ తగిలేది

భావోద్వేగాలను సునాయాసంగా పండించగల టాలీవుడ్ నటులలో సత్యదేవ్ ఒకరు. తాజాగా ఆయన నటించిన 'జీబ్రా' సినిమా విడుదలై మంచి పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకుంది. ఈ మూవీ సక్సెస్‌తో ఆనందంలో ఉన్న సత్యదేవ్.. తన నటనా ప్రస్థానం గురించి, ఇంతకు ముందు సక్సెస్ వచ్చినట్లుగా వచ్చి తృటిలో తప్పిపోతుంటే ఎలా ఉండేదో షేర్ చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే చాలా బావుందనిపిస్తోంది. కానీ ఎందుకో నాకు రావాల్సినన్ని విజయాలు రాలేదనిపిస్తుంది. 'బ్లఫ్ మాస్టర్' బావుందని ఇప్పుడు అనేక మంది చెబుతూ ఉంటారు. కానీ అది పెద్ద విజయం సాధించలేదు. 'ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' సినిమాను ఇప్పటికీ మెచ్చుకుంటారు. కానీ కొవిడ్‌వల్ల ఆ సినిమా పెద్దగా ఆడలేదు. 'తిమ్మరసు' కూడా చాలా మంచి సినిమా. అది విడుదలయ్యే సమయంలో కొవిడ్ సెకండ్ వేవ్ వచ్చింది. సినిమా హాళ్లలో 50 శాతం మందినే అనుమతించేవారు. దాంతో అనుకున్నంత విజయం సాధించలేదు. తర్వాత 'కృష్ణమ్మ' రెండేళ్లు ఆగిపోయింది. ఆ సినిమా విడుదలయిన వెంటనే.. అంటే ఆరు రోజులకే ప్రైమ్ ఓటీటీలో వదిలేశారు. దీంతో కలెక్షన్లు సరిగ్గా రాలేదు. ఇప్పుడు 'జీబ్రా'తో విజయం సాధించాను. ఇక్కడ ఒక మాట చెప్పాలి. నా సినిమాలు విజయాలు సాధించటానికి ఎంత చేయగలనో అంత చేస్తున్నాను. విజయాలు వచ్చే వరకు పట్టుదల వీడను. ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాను. ఇక విజయాలు తృటిలో తప్పిపోతుంటే మొదట్లో చాలా బాధగా అనిపించేది. 'కచ్చితంగా అవుతుంది' అనుకున్నప్పుడల్లా ఎదురుదెబ్బ తగిలేది. దాని నుంచి బయట పడి మళ్లీ ట్రాక్ ఎక్కామనుకున్నప్పుడు మరో దెబ్బ.. ఇప్పటి వరకు ఇలా గడిచింది. దీనితో బహుశా నా ప్రయాణం ఇంకా మొదలవలేదు అనే సిద్ధాంతాన్ని నమ్మటం మొదలు పెట్టాను. కొందరికి అతి త్వరగా విజయం లభిస్తుంది. 25 ఏళ్లకే సీఈఓలు అయిపోతారు. 50 ఏళ్లు వచ్చేసరికి పతనం అంచుకు చేరుకుంటారు. కొందరు 50 ఏళ్లకు విజయం సాధించవచ్చు. కానీ ఆ విజయం వారి జీవితం చివరి దాకా ఉంటుంది. నాకు కూడా అంతేనేమో అనుకుంటాను. చాలా మంది ఒక శుక్రవారంతో నటుల జీవితం మారిపోతుందని అనుకుంటూ ఉంటారు. బహుశా ఆ శుక్రవారం నా జీవితంలో ఇంకా రాలేదు. ఇప్పటి వరకు నేను పెద్ద ప్రొడక్షన్ హౌస్‌లలో సినిమాలు చేయలేక పోయాను. నాకు అలాంటి ఛాన్స్ దొరకలేదు. 'జీబ్రా' తర్వాత నాకు అలాంటి అవకాశాలు వస్తాయనుకుంటున్నానని చెప్పుకొచ్చారు.




## విలన్‌గా విజయ్ ఆంటోనీ మేనల్లుడి గ్రాండ్ ఎంట్రీ

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో నటుడిగా, సంగీత దర్శకుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా మల్టీటాలెంటెడ్ స్కిల్స్‌తో వినోదాన్ని అందిస్తున్న అతికొద్ది సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు విజయ్ ఆంటోని బిచ్చగాడు సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన విజయ్ ఆంటోనీ గగన మార్గన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడని తెలిసిందే. లియో జాన్ పాల్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం యూనిక్ మర్డర్ మిస్టరీ నేపథ్యంలో సాగే డిటెక్టివ్ ఫిక్షన్‌గా వస్తోంది. ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్‌లో ముఖంపై గాట్లతో కొంచెం ఆందోళనగా ఉన్నట్టుగా కనిపిస్తున్న స్టిల్ ప్రేక్షకుల్లో సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా సినిమా విలన్‌ను పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన లుక్స్ తో ఇంట్రెస్టింగ్ వార్తలను అందరితో షేర్ చేసుకున్నారు మేకర్స్. ఈ మూవీతో విజయ్ ఆంటోనీ మేనల్లుడు అజయ్ ధీషన్ విలన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నాడు. విజయ్ ఆంటోనీ, అజయ్ ధీషన్ మధ్య భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండబోతున్నాయని తాజా పోస్టర్లు చెప్పకనే చెబుతున్నాయి. మరి సిల్వర్ స్క్రీన్‌పై మామా అల్లుళ్ల ఫైట్ ఎలా ఉండబోతున్నది ఆసక్తికరంగా మారింది. డెబ్యూ సినిమాతో అందరి ఫోకస్ తనవైపు తిప్పుకుంటున్నాడు అజయ్ ధీషన్. ఈ చిత్రాన్ని విజయ్ ఆంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా ఆంటోనీ నిర్మిస్తున్నారు.

## శివరాజ్ కుమార్ 'భైరతి రణగల్' ట్రైలర్ రిలీజ్



కన్నడ చక్రవర్తి స్టార్ హీరో శివరాజ్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం భైరతి రణగల్. ఈ సినిమాకు నర్తన్ దర్శకత్వం వహిస్తుండగా.. సప్త సాగరాలు దాటి హీరోయిన్ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా కన్నడలో నవంబర్ 15న ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన టాక్‌తో తాజాగా తెలుగులో డబ్ చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే శివరాజ్ కుమార్ మరోసారి తన మాస్ యాక్షన్‌తో అలరించబోతున్నట్లు తెలుస్తుంది. 2017లో సూపర్ హిట్ చిత్రంగా నిలిచిన మఫ్తీకి ప్రీక్వెల్‌గా ఈ చిత్రం వస్తుండగా.. గీతా పిక్చర్స్ బ్యానర్ పై గీతా శివరాజ్ కుమార్ ఈ సినిమాను నిర్మించింది. తెలుగుతో పాటు తమిళంలో ఈ చిత్రాన్ని నవంబర్ 29న విడుదల చేయనున్నారు మేకర్స్.

## నాగచైతన్యతో మీనాక్షి చౌదరి





టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం తండేల్ సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. చందూ మొండేటి డైరెక్ట్ చేస్తున్న ఈ రొమాంటిక్ డ్రామా ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా విడుదల కాకముందే ఎన్‌సీ24ను ప్రకటించేసి అక్కినేని అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు. విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ వర్మ దండు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. మైథలాజికల్ టచ్‌తో ఈ సినిమా ఉండబోతుందట. ఈ సినిమా షూటింగ్ డిసెంబర్ రెండో వారం నుంచి షురూ కానుందని తెలుస్తుండగా.. తాజాగా ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఎవరు కనిపించబోతున్నారనే దానిపై ఆసక్తికర వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ది గోట్, లక్కీ భాస్కర్ సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్న మీనాక్షి చౌదరిని హీరోయిన్‌గా తీసుకోబోతున్నారట. ప్రస్తుతానికి ఇది అధికారిక వార్త కాకున్నా.. అప్పుడే ఈ న్యూస్‌ను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు చైతూ ఫాలోవర్లు. మరి మేకర్స్ దీనిపై రాబోయే రోజుల్లో ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఎన్‌సీ24 వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లపై బోగవల్లి ప్రసాద్–సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# రెండు రోజులే గడువు..

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మహాయుతి కూటమి అధికారానికి అవసరమైన మెజార్టీ సాధించింది. సీఎం కుర్చీ ఎవరనేదానిపై కూటమి పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన అంటూ మరో వార్త హల్‌చల్ చేస్తోంది. స్పష్టమైన మెజార్టీ మహాయుతి కూటమికి వచ్చిన తర్వాత కూడా రాష్ట్రపతి పాలన విధించడం ఏమిటనే చర్చ జరుగుతోంది. వాస్తవానికి మహారాష్ట్ర శాసనసభ పదవీకాలం నవంబర్ 26తో ముగుస్తుంది. శాసనసభ పదవీ కాలం ముగిసేలోపు కొత్త ప్రభుత్వం కొలువుదీరాల్సి ఉంటుంది. అంటే నవంబర్ 26లోపు మహాయుతి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఏర్పాటులో ఏదైనా ఆలస్యం జరిగి నవంబర్ 26లోపు సీఎం ప్రమాణ స్వీకారం జరగకపోతే అక్కడ రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంటుంది. కొత్త ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడితే అప్పటివరకు ప్రెసిడెంట్ రూల్ కొనసాగుతుంది. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే మాత్రం మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలనకు అవకాశాలు లేవనే చెప్పుకోవాలి. నవంబర్ 25 లేదా 26వ తేదీన మహాయుతి కూటమి నుంచి ఒకరు సీఎంగా ప్రమాణం చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మరోసారి సీఎంగా ప్రమాణం చేసే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. భవిష్యత్తు రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ అధిష్టానం షిండే సీఎం అభ్యర్థిత్వానికి ఓకే చెప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీఎం ఎవరనేదానిపై బీజేపీ, షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ మధ్య చర్చలు జరుగుతున్నాయి.



గతంలో వలె ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు సోమ, మంగళవారాల్లో ప్రమాణం చేయనున్నారు. అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా ఉండేందుకు అంగీకరించినప్పటికీ కీలక శాఖలు తనకు ఇవ్వాలని అడిగినట్లు తెలుస్తోంది. సీఎం పదవి శివసేనకు ఇస్తే హోంశాఖను బీజేపీ తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోసారి ఆర్థిక శాఖ మంత్రిగా పవార్ ఉండే అవకాశాలు లేకపోలేదు. హోంశాఖను అజిత్ పవార్ అడుగుతున్నప్పటికీ బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాల్సి ఉంది.

**సీఎం ఎవరు..**

మహారాష్ట్ర సీఎం ఎవరనే ఉత్కంఠ ఇంకా వీడలేదు. ఓవైపు ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రి పదవిని కోరుకుంటుండగా.. అజిత్ పవార్ సైతం ఆసక్తి చూపిస్తున్నారు. బీజేపీ శ్రేణులు మాత్రం ఫడ్నవీస్‌ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ఫడ్నవీస్ సీఎం అంటూ పోస్టర్లు వెలిశాయి. బీజేపీ అధిష్టానం మాత్రం ఎవరిని సీఎం చేయాలనే అంశం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈరోజు సాయంత్రానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరనేదానిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# సోషల్ మీడియాతో న్యాయమూర్తులను ప్రభావితం చేస్తున్నారు..!

న్యాయమూర్తులు జాగ్రత్తగా ఉండాలని మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. కేసుల తీర్పులను ప్రభావితం చేసేందుకు కొందరు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారన్నారు. దానిపై అప్రమత్తంగా ఉండాలని అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత రోజుల్లో యూట్యూబ్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ కారణంగా 20 సెకన్ల ఆధారంగా అభిప్రాయాన్ని ఏర్పరచాలని కోరుకుంటున్నారని.. ఇది ప్రమాదకరమన్నారు. కోర్టుల నిర్ణయాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించేరందుకు ప్రతి పౌరుడికి హక్కు ఉందని.. అయితే, కోర్టు నిర్ణయాలను దాటి న్యాయమూర్తులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకున్న సమయంలో 'ఇది నిజంగా భావ ప్రకటన స్వేచ్ఛా? అనే ప్రాథమిక ప్రశ్నను లేవనెత్తుతుందన్నారు. కోర్టుల్లో నిర్ణయం తీసుకునే ప్రక్రియ చాలా తీవ్రమైందని.. దీన్ని అర్థం చేసుకునే ఓపిక, సహనం ఎవరికీ లేదన్నారు.

ఇది చాలా చిన్న విషయం అయినా.. భారత న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న చాలా తీవ్రమైన సమస్య అని జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. సోషల్ మీడియా ట్రోల్స్ న్యాయమూర్తులపై ప్రభావం చూపుతుందా? అన్న ప్రశ్నకు



ఆయన స్పందిస్తూ.. న్యాయస్థానాల్లో తీసుకుంటున్న నిర్ణయాలను మార్చేందుకు ప్రత్యేక వర్గాలు ప్రయత్నిస్తున్నాయని.. ఈ క్రమంలో న్యాయమూర్తులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో చట్టాల చెల్లుబాటును నిర్ణయించే అధికారం రాజ్యాంగ న్యాయస్థానాలకు అప్పగించినట్లు గుర్తు చేశారు. అధికార విభజన చట్టాన్ని రూపొందించే పనిని శాసనసభ చేస్తుందని, చట్టాన్ని అమలు చేయడం కార్యనిర్వాహక వర్గం ద్వారా జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థ చట్టాన్ని అర్థం చేసుకుని వివాదాలను పరిష్కరిస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం జోక్యం చేసుకోవాల్సిన బాధ్యత న్యాయస్థానాలకు ఉందన్నారు. విధాన రూపకల్పన అనేది శాసనసభ పని, కానీ దాని చెల్లుబాటును నిర్ణయించడం న్యాయస్థానాల పని, బాధ్యత అన్నారు. అదే సమయంలో కొలీజియం వ్యవస్థను సమర్థించారు. దీనిపై అపోహలు ఉన్నాయని.. వాటిని తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయమూర్తుల నియామకంలో కొలీజియం ప్రత్యేక పాత్ర పోషిస్తుందదన్నారు. న్యాయమూర్తుల రాజకీయరంగ ప్రవేశంపై ప్రశ్నించగా.. రాజ్యాంగం, చట్టంలో ఎలాంటి నిషేధం లేదన్నారు. పదవీ విరమణ తర్వాత సమాజం జడ్జిగానే చూస్తుందని.. ఇతర పౌరులకు అనుకూలమైన విషయాలు పదవీ విరమణ చేసిన తర్వాత కూడా న్యాయమూర్తులకు సరిగా ఉండవన్నారు. పదవీ విరమణ తీసుకునే నిర్ణయాలు న్యాయమూర్తిగా ఆయన పనిని అంచనా వేసే వారిపై ప్రభావం చూపుతాయో లేదో అనేది ప్రధానంగా ప్రతి న్యాయమూర్తి నిర్ణయించుకోవాలన్నారు.

# అత్యధిక, అత్యల్ప మెజార్టీలు ఇవే.. మహా ఓటరు తీర్పులో ఎన్నో ట్విస్టులు..

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మహాయుతి, మహా వికాస్ అఘాడి మధ్య జరిగిన పోరులో బీజేపీ, షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కలిసిన మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. మహాయుతి సృష్టించిన సునామీకి కాంగ్రెస్, ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(యూబీటీ)లు కలిసిన మహా వికాస్ అఘాడి పత్తా లేకుండా పోయింది. మహారాష్ట్ర ఓటరు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో మహాయుతి కూటమి అభ్యర్థులు గెలిచిన స్థానాల్లో ఎక్కువ నియోజకవర్గాల్లో భారీ మెజార్టీ సాధించారు. మహా వికాస్ అఘాడి గెలిచిన స్థానాల్లో శివసేన(యూబీటీ) అభ్యర్థుల్లో ఒకరే 50వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు. మిగతా అభ్యర్థులు 50 వేల లోపు మెజార్టీ సాధించారు. మహాయుతి కూటమిలో మాత్రం దాదాపు 15 మంది లక్షలకు పైగా మెజార్టీ సాధించారు. బీజేపీ అభ్యర్థులు ఎనిమిది చోట్ల, షిండే నేతృత్వంలోని శివసేన మూడు చోట్ల, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ నాలుగు చోట్ల లక్షకు పైగా మెజార్టీ సాధించింది. మొత్తం మహాయుతి కూటమి 235 స్థానాల్లో మహా వికాస్ అఘాడి 49, ఎంఐఎం ఒకటి, పీడబ్ల్యూపీఐ ఒక స్థానంలో గెలుపొందగా ఇతరులు రెండు స్థానాల్లో గెలిచారు. అత్యధిక మెజార్టీ సాధించిన వారిలో ఎక్కువమంది బీజేపీ, షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి చెందిన అభ్యర్థులే ఉన్నారు.



**అత్యధికం.. అత్యల్ప స్థానాలు ఇవే..**

మహారాష్ట్రలోని సిర్పూర్ శాసనసభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కాశీరామ్ వెచన్ పవార్ తన సమీప ప్రత్యర్థి స్వతంత అభ్యర్థి డాక్టర్ జితేంద్ర యువరాజ్ ఠాకూర్‌పై లక్షా 45వేల 944 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మహారాష్ట్ర మొత్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా కాశీరామ్ వెచన్ పవార్ రికార్డు సృష్టించారు. ఇక ఎంఐఎం అభర్థి ముఫ్తీ మహ్మద్ ఇస్మాయిల్ అబ్దుల్ మాలేగావ్ సెంట్రల్ నుంచి కేవలం 162 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గత ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి 38,519 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందిన ఎంఐఎం అభ్యర్థి ముఫ్ మహ్మద్ ఇస్మాయిల్ ఈ ఎన్నికల్లో కేవలం 162 ఓట్ల తేడాతో గెలిచారు. మహారాష్ట్రలో అతి తక్కువ మెజార్టీతో గెలిచిన అభ్యర్థిగా ఇస్మాయిల్ నిలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్‌కు చెందిన నానాబహు ఫల్గుణరావ్ పటేల్ సకోలి నియోజకవర్గం నుంచి 208 ఓట్ల తేడాతో గెలిచారు.

**మహా ఓటరు తీర్పులో ట్విస్ట్‌లు..**

మహారాష్ట్ర ఓటర్లు ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఈ ఎన్నికల్లో స్పష్టమైన తీర్పునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి ఎక్కువ స్థానాలు సాధించడంతో మహారాష్ట్రలో ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని, పార్టీని చీల్చారనే ఉద్దేశంతో షిండే, అజిత్ పవార్‌పై ప్రజలు కోపంగా ఉన్నారంటూ మహా వికాస్ అఘాడి చేసిన ప్రచారం అసత్యమని ఫలితాల ద్వారా తెలుస్తోంది. మహాయుతి కూటమి అధికారంలో ఉండాలని ప్రజలు స్పష్టమైన తీర్పునివ్వగా.. ఈ ఎన్నికల్లో మాత్రం హిందూ ఓట్లు పోలరైజ్ అయ్యాయనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. మొత్తం సీట్లలో 80 శాతానికి పైగా సీట్లను మహాయుతి కూటమి గెలుచుకోవడంతో ఓట్ల పోలరైజేషన్ జరిగిందనే చర్చ జరుగుతోంది.

## తప్పుగా చూపించిన జీపీఎస్.. నిర్మాణంలో ఉన్న వంతెన పైనుంచి పడిన కారు, ముగ్గురు మృతి



**లక్నో:** జీపీఎస్ నావిగేషన్ మ్యాప్ తప్పుగా చూపించడంతో నిర్మాణంలో ఉన్న వంతెన పైనుంచి కారు కింద పడింది. అందులో ప్రయాణించిన ముగ్గురు వ్యక్తులు ఈ ప్రమాదంలో మరణించారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కొందరు వ్యక్తులు బరేలీ నుంచి బదౌన్ జిల్లాలోని డేటాగంజ్‌కు కారులో వెళ్తున్నారు. ఆదివారం ఉదయం పది గంటల సమయంలో ఖల్పూర్-దతాగంజ్ రహదారిపై ఆ కారు వేగంగా ప్రయాణించింది. కాగా, నావిగేషన్ పొరపాటు వల్ల నిర్మాణంలో ఉన్న వంతెనపైకి ఆ కారు దూసుకెళ్లింది. దీంతో వంతెన పైనుంచి కింద ఉన్న రామగంగా నదిలో అది పడింది. ఆ కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు మరణించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను కారు నుంచి బయటకు తీశారు. పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు, కొన్ని నెలల కిందట భారీ వరదల కారణంగా నిర్మాణంలో ఉన్న వంతెన ముందు భాగం నదిలో కూలిపోయిందని పోలీసులు తెలిపారు. దీని గురించి జీపీఎస్‌లో మార్పు చేయకపోవడంతో నావిగేషన్ మ్యాప్‌లో తప్పుగా చూపించిందని చెప్పారు. అలాగే ఆ వంతెన ప్రవేశం వద్ద ఎలాంటి సూచనలు, హెచ్చరికలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఆ కారు తప్పుదారి పట్టిందని, వంతెన పైనుంచి కింద ఉన్న నదిలో పడిందని వెల్లడించారు.

## మసీదు సర్వే నేపథ్యంలో హింస.. ముగ్గురు మృతి, 30 మందికిపైగా గాయాలు



**లక్నో:** మసీదు సర్వేను స్థానికులు అడ్డుకున్నారు. పోలీసులతో ఘర్షణ సందర్భంగా రాళు రువ్వారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. దీంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఈ హింసలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పోలీసులతో సహా 30 మందికిపైగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మొఘల్ కాలం నాటి జామా మసీదుపై ఒక వ్యక్తి స్థానిక కోర్టును ఆశ్రయించాడు. హిందూ ఆలయాన్ని కూల్చి అక్కడ మసీదు నిర్మించినట్లు ఆరోపించాడు. దీంతో సర్వే చేయాలని కోర్టు ఆదేశించింది. మంగళవారం తొలిసారి సర్వే జరుపడడంతో ఉద్రికత్తలకు దారితీసింది. కాగా, ఆదివారం ఉదయం 7 గంటలకు అడ్వకేట్ కమిషనర్ నేతృత్వంలోని సర్వే బృందం ఆ మసీదు వద్దకు చేరుకున్నది. పోలీసులు కూడా భారీగా మోహరించారు. అయితే సుమారు వెయ్యి మందికిపైగా స్థానికులు సర్వే బృందాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో ఘర్షణ జరిగింది. స్థానికులు రాళ్లు రువ్వడంతోపాటు పలు వాహనాలను తగులబెట్టారు. మరోవైపు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించారు. టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించడంతోపాటు లాఠీ ఛార్జ్ చేశారు. ఈ హింసలో నయీమ్, బిలాల్, నౌమాన్ అనే ముగ్గురు వ్యక్తులు మరణించారు. సుమారు 20 మందికిపైగా పోలీసులతో సహా 30 మందికిపైగా గాయపడ్డారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొనడంతో భారీగా పోలీసులను మోహరించారు.

## అదానీ లంచాల వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చించాలి



పార్లమెంట్ శీతాకాల సమావేశం సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ఆదివారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది. అయితే, అదానీ గ్రూప్‌పై లంచం ఆరోపణలపై చర్చించాలని అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ డిమాడ్ చేసింది. శీతాకాల సమావేశాల్లో విపక్షాలు ఈ అంశంపై చర్చకు పట్టుపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో సమావేశాలు స్తంభించే అవకాశం ఉండగా.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీకి కొత్త ఊరటనిచ్చాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, శివసేన, బీజేడీ తదితర పార్టీల నేతలు సమావేశానికి హాజరయ్యారు. శీతాకాల సమావేశాలు సోమవారం నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. వక్ఫ్ సవరణ బిల్లు, మణిపూర్ హింసాకాండపై చర్చకు డిమాండ్ చేసే అవకాశం ఉన్నది. ఇప్పటికే పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికా ఆరోపణలపై ప్రతిపక్షాలు కేంద్రంపై విరుచుకుపడుతున్నాయి. గౌతమ్ అదానీ కేసుపై పార్లమెంట్ సంయుక్త కమిటీతో విచారణ జరిపించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సమావేశానంతరం కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ మాట్లాడుతూ అదానీ లంచాల కుంభకోణంపై సమావేశంలో చర్చకు అనుమతించాలని తమ పార్టీ ప్రభుత్వాన్ని కోరిందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుపై చర్చించేందుకు ఏర్పాటైన జేపీసీ శీతాకాల సమావేశాల మొదటి వారం చివరిలో తన నివేదికను సమర్పించే అవకాశం ఉన్నది. జేపీసీలో చేరిన విపక్ష ఎంపీలు నివేదిక సమర్పించేందుకు మరింత సమయం కావాలని డిమాండ్ చేస్తున్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 26న సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమంపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం పంజాబ్ కోర్టుల సవరణ బిల్లు, మర్చంట్ షిప్పింగ్ బిల్లు, కోస్టల్ షిప్పింగ్ బిల్లు, ఇండియన్ పోర్ట్స్ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నది. సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజుజు మాట్లాడుతూ సమావేశానికి 30 రాజకీయ పార్టీలకు చెందిన 42 మంది నేతలు హాజరయ్యారన్నారు. కొన్ని అంశాలపై నేతలు చర్చించాలన్నారు. కానీ, లోక్‌సభ, రాజ్యసభలో మంచి చర్చ జరగాలని కోరుకుంటున్నామన్నారు. ఏ అంశంపైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.